ఆంధ్రజ్యోతి ****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 26 డిసెంబరు 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.125	210	230
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 27.5 కనిష్ఠం 20.0



వాహనసం

ఇది సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని కోదాడ-జడ్చర్ల రాష్ట్ర రహదారి మార్గం. నిత్యం రద్దీగా ఉండే ఈ హైవేపై ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. వాహనదారుల నిర్లక్ష్యంతో చోటుచేసుకుంటున్న ప్రమాదాల్లో ప్రాణాలు పోతున్నాయి. రద్దీగా ఉండే రోడ్డు పక్కన డీసీఎం నిలిపివేయగా, రాంగ్ రూట్‌లో ఎదురుగా కారు వస్తోంది. రోడ్డు చివరగా వెళ్లాల్సిన ద్విచక్రవాహనదారుడు తప్పని పరిస్థితుల్లో రోడ్డు మధ్యలో వెళ్తున్నాడు. ఇలా ఎవరికి వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

- రోడ్డువెంట నిలిపి ఉంచిన వాహనాలతో మృత్యువాత
- ఫలితమివ్వని హైవే పెట్రోలింగ్
- ప్రధాన రహదారులపై నిత్యం ప్రమాదాలు
- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాద మృతులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా చుట్టూ జాతీయ, రాష్ట్ర రహదారులు విస్తరించి ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారితో పాటు హైదరాబాద్-వరంగల్, నార్కట్‌పల్లి-అద్దంకి రహదారులపై నిత్యం రాకపోకల రద్దీ ఉంటుంది. వీటికి తోడు కోదాడ-జడ్చర్ల, సాగర్-హైదరాబాద్ రహదారిపై రాకపోకలు కొనసాగుతుంటాయి. ఈ క్రమంలో హైవేల వెంట నిర్లక్ష్యంగా నిలుపుతున్న వాహనాలు ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. అతివేగం, అజాగ్రత్తకు తోడు డ్రైవర్ల నిర్లక్ష్య వాహన నిలిపివేత ప్రాణాల ప్రయాణికుల మీదకు తెస్తోంది. వీటిని నివారించాల్సిన పోలీసుల పెట్రోలింగ్ ఆశించిన మేర లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

6

ఏసు మార్గమే.. సన్మార్గం





జిల్లాకేంద్రంలో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు, కేక్ కట్ చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలాత్రిపాఠి

క్రిస్మస్ సంబురాలను జిల్లావ్యాప్తంగా బుధవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధల నడుమ జరుపుకున్నారు. ఉదయం నుంచే చర్చీలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

8

శిశు సంరక్షణ కేంద్రానికి సకల సౌకర్యాలు

రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జిల్లాకేంద్రంలోని నవజాత శిశు కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలోని నవజాత శిశుసంరక్షణ కేంద్రానికి కావాల్సిన సకల సౌకర్యాలు కల్పిస్తానని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రూ.30 లక్షల వ్యయంతో శిశు సంరక్షణ కోసం అధునాతమైన వైద్య పరికరాలను అందించినట్లు తెలిపారు. ఇంకా అవసరమైన వసతుల గురించి తమ దృష్టికి తీసుకువస్తే 24 గంటల్లో ఏర్పాటు చేస్తామన్నారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య పరికరాల కొరత ఉందని కలెక్టర్ తన దృష్టికి తీసుకురాగానే ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నవజాత శిశువులకు వివిధ రకాల ఇన్‌ఫెక్షన్ల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, అందువల్లే ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని ఈ కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్, పిల్లల డాక్టర్ వందన, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్ పాల్గొన్నారు.

ఏసు బోధనలను ఆచరించాలి

నల్లగొండ కల్చరల్: మానవాళికి ఏసు క్రీస్తు అందించిన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించినప్పుడే వారి జీవితం సుఖమయంగా ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలోని దేవరకొండ రోడ్డులో మరియరాణి చర్చి, క్లాక్ టవర్ సెంటర్‌లోని బాప్టిస్టు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడారు. ఏసుక్రీస్తు ఇచ్చిన సందేశాలు కరుణ, దయ, జాలి, ప్రేమ వంటివి ఆచరించినప్పుడు సమాజం శాంతియుతంగా ఉంటుందన్నారు. క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకుంటున్నారని, క్రిస్మస్ పండుగకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రైస్తవులు సమాజ శాంతి కోసం పాటుపడుతున్నారన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రపంచానికి ఏసుక్రీస్తు గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ముఖ్య ప్రసంగింకులు పందు ప్రవీణ్ కుమార్, సంఘ కాపరి బంక ప్రవీణ్ కుమార్,చర్చి అధ్యక్షుడు కిష్టఫర్, మాణిక్యం, అబార్ష లోం, విలియం, మత్స్యగిరి, లక్ష్మయ్య, రమేష్, జోసఫ్ పాల్గొన్నారు.

సర్వమతాల ఆదరణే కాంగ్రెస్ లక్ష్యం : ముత్తినేని



చర్చిని ప్రారంభిస్తున్న ముత్తినేని వీరయ్యావర్మ

తిరుమలగిరి(సాగర్): సర్వమతాలను సమానంగా ఆదరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యవర్మ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీరాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని, హ్యాపీ హోం అనాథ వృద్ధ శరణాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చిలో క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిస్తే ప్రపంచం లో శాంతి, ప్రేమ, కరుణ విలసిల్లుతాయన్నారు. సమాజంలో శాంతి, సౌభృత్వానికై ఏసుక్రీస్తు చేసిన బోధనలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో శాంతి నెలకొనాలంటే క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ మాల్యాద్రిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు మునినాయక్, కొర్ర శంకర్, స్థానికులు పాల్గొన్నారు.

యాదగిరికొండపై భక్తుల సందడి

స్వామివారిని దర్శించుకున్న 60వేల మంది భక్తులు



7

ప్రధాన క్యూలైన్లలో భక్తుల సందడి, (ఇన్‌సెట్‌లో) ఉత్సవమూర్తులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కీలకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాల నియామకంపై ఉత్కంఠ కొనసాగుతోంది. చైర్మన్ పదవుల కోసం కీలక నాయకుల నడుమ పోటాపోటీ నెలకొనడంతో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తేల్చుకోలేక సతమతమవుతున్నారు. కొన్ని కమిటీలపై ఆశావహుల నడుమ పోటీ ఉంటే, మరికొన్ని కమిటీల్లో నియామకాలపై కీలకనేతల మధ్య అభిప్రాయబేధాలుండడం జాప్యానికి కారణంగా తెలుస్తోంది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)



పెండింగ్ మార్కెట్ కమిటీలపై ఉత్కంఠ

- ఉమ్మడి జిల్లాలో ఏడు కమిటీలపై కుదరని ఏకాభిప్రాయం
- సూర్యాపేట, మిర్యాలగూడ పీఠాలు దక్కించుకునేదెవరనే ఆసక్తి
- కోదాడ, హుజూర్‌నగర్ కమిటీలపై కొనసాగుతున్న కసరత్తు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 21 మార్కెట్ కమిటీలకు ఇప్పటికే 14 కమిటీలకు పాలకవర్గాలు ఏర్పాటుకాగా, మిగిలిన సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, చౌటుప్పల్, చండూరు మార్కెట్ కమిటీల పాలకవర్గాలు ఏర్పాటు కాలేదు. ఈ కమిటీలకు ఎవరిని చైర్మన్లుగా నియమిస్తారనే అంశంపై కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. కీలకమైన ద్వితీయశ్రేణి నాయకులు ఈ చైర్మన్ పదవులు ఆశిస్తుండడంతో ఎవరిని ఎంపికచేస్తే ఎలా ఉంటుందనే అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేలు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

నిలిచిపోయిన సూర్యాపేట చైర్మన్ ఎంపిక

రాష్ట్రంలోనే కీలకమైన సూర్యాపేట మార్కెట్ కమిటీ పాలకవర్గ చైర్మన్ అభ్యర్థి ఎంపిక విషయంలో జాప్యానికి కాంగ్రెస్‌లోని ఆనియోజకవర్గ కీలకనేతలిద్దరి నడుమ ఏకాభిప్రాయం లేకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. మాజీమంత్రి, తన ముఖ్య అనుచరుడు కొప్పుల వేణారెడ్డికి చైర్మన్ పదవితో పాటు, వీరన్ననాయక్‌కి వైస్‌చైర్మన్ పదవి, ఇతర డైరెక్టర్ పదవులకు పేర్లు సూచిస్తూ మార్కెటింగ్‌శాఖకు సిఫార్సు చేశారు. అయితే కార్పొరేషన్ చైర్మన్ వర్గం ఈ జాబితాను అంగీకరించలేదు. మాజీ మంత్రి అనుచరుడే అయిన మరో కీలకనేత పోతుభాస్కర్ చైర్మన్‌గా, గట్టు శ్రీనివాస్ వైస్ చైర్మన్‌గా కమిటీని మార్కెటింగ్‌శాఖ ఖరారు చేసినప్పటికీ భాస్కర్ చైర్మన్ బాధ్యతలు తీసుకోవడానికి సుముఖత చూపకపోవడంతో ఆ కమిటీ కూడా పెండింగ్‌లో పడిపోయింది. మాజీమంత్రి ముఖ్య అనుచరుడు తప్ప ఆయన ఇతర ఏ పేరు సూచించినా చైర్మన్ పదవికి అంగీకరిస్తామని కార్పొరేషన్ చైర్మన్ వర్గం అధిష్ఠానానికి తెలియజేయడం, అందుకు మాజీమంత్రి ససేమిరా అంటుండడం వల్లే ఈ కమిటీ నియామకం నిలిచిపోయిందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చసాగుతోంది. ఇటీవల పార్టీ సమావేశాల్లో మాజీమంత్రి ముఖ్య..

- మిగతా 7వ పేజీలో...

మిర్యాలగూడ మార్కెట్ దక్కేదెవరికో..?

మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే అంశం ఆసక్తికరంగా మారింది. గతపదేళ్లుగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్ముకొని పనిచేసిన వర్గాలకివ్వాలనే వాదనకు తోడుగా,పార్టీకోసం గతఎన్నికల్లో బలంగా పోరాడిన నాయకులకు ప్రాధాన్యమివ్వాలనే సూచనలు పార్టీలో అన్నిస్థాయిల్లో వ్యక్తమవుతున్నాయని కీలకనేతలు చె బుతున్నారు. ఇక్కడ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళలకు రిజర్వ్ కావడంతో బీసీవర్గాలకివ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. అన్ని సమీకరణాలు సరిపోలేలా చైర్‌పర్సన్‌ని ఎంపిక చేసేందుకు కసరత్తు సాగుతున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రధానంగా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ సతీమణి కృష్ణవేణి, మిర్యాలగూడ మండలం కిష్టాపురానికి చెందిన సారెడ్డి అనూష శంకర్‌రెడ్డి, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి సతీమణి గాయం రజిత పేర్లని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపిక వ్యవహారంలో గత రెండు దశాబ్దాలుగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుండడం, ఈసారి కూడా అదే ఒరవడి కొనసాగుతోందని కాంగ్రెస్‌లో చర్చ సాగుతోంది.

మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, చౌటుప్పల్ మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులకోసం తీవ్ర పోటీ నెలకొంది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశీస్సులు పొందడం ద్వారా చైర్మన్ పదవులు దక్కించుకునేందుకు ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. పనే ప్రామాణికంగా ఎంపిక చేస్తామని ఆశావహులకు ఎమ్మెల్యే స్పష్టం చేస్తుండడంతో ఉత్కంఠ కొనసాగుతోంది. చండూరు మార్కెట్ చైర్మన్ పదవి బీసీలకు రిజర్వ్ కావడంతో ఈపదవికోసం గట్టుప్పల్ మాజీ సర్పంచ్ జనార్దన్, చండూరు ముఖ్యనేత కోడి గిరిబాబు, మాజీ సర్పంచులు బూడిద లింగయ్యాయాదవ్(ఇప్పర్తి), చెరుపల్లి వెంకటేశం(పలివెల) బలంగా పోటీపడుతున్నారు. వీరిలో చైర్మన్ పదవికి ఎమ్మెల్యే ఎవరిని ఎంపికచేస్తారనే దానిపై అందరిలో ఆసక్తి కనబడుతోంది. మరోవైపు ఎస్సీ వర్గానికి రిజర్వ్ అయిన చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ పదవికోసం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉబ్బ వెంకటయ్య, చిన్న కొండూరు మాజీ సర్పంచ్ బక్క శ్రీనివాస్, సీనియర్‌నేత బోయ రాంచందర్ పోటీపడుతున్నారు.

రాజగోపాల్‌రెడ్డి ఆశీస్సులకోసం నిరీక్షణ

గిరిజన భూములు సస్యశ్యామలం

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



కాల్వలకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూల్యా తండా సమీపంలోని వరదకాల్వ ఎత్తిపోతల నుంచి ఎస్ఎల్‌బీసీ డీ-8, 9 కాల్వలకు ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నీటి ద్వారా పెద్దవూర, తిరుమలగిరి(సాగర్) మండలాల్లోని చలకుర్తి, కుంకుడుచెట్టు, బోనూతల, తూటిపేటతండా, గాత్‌తండా, రంగుండ్లతండా, ఎల్లాపురం గ్రామాలు, గిరిజనతండాల్లో చివరి భూములకు సాగునీరు అందుతాయన్నారు.

ఆయా గ్రామాల రైతులు సమన్వయం చేసుకొని నీటిపొరుదల చేసుకోవాలని సూచించారు. 2013-14లో మాజీ మంత్రి జానారెడ్డి మంజూరు చేయించినప్పటికీ పదేళ్లుగా కాలయాపన చేస్తూ నిరాదరణకు గురైందన్నారు. వరదకాల్వకు మూడు పంపుల ద్వారా నీటిని తరలిస్తుండగా అందులోని ఒక పంప్‌కు డివైడర్ ద్వారా లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి ఈ కాల్వలకు నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖరెడ్డి, తిరుమ లగిరి(సాగర్) మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, సీఈ వి.అజయ్‌కుమార్, ఏఈ సత్యనారాయణ, డీఈ వేణు పాల్గొన్నారు.

సాగర్ నియోజకవర్గానికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లు

నిడమనూరు: నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించినట్లు ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తెలిపా రు. మండలంలోని తుమ్మడం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. మొదటి విడతగా అన్ని నియోజకవర్గాలకు 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుండగా, తన విజ్ఞప్తి మేరకు సాగర్ నియోజకవర్గానికి 5వేల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తా మన్నారు. పరిసర గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పూర్తిగా నివారించేందుకు తుమ్మడంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయిస్తానన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, మండల వైద్యాధికారి అరవింద్, మాజీ ఎంపీపీ యడవెల్లి రంగశాయిరెడ్డి, వల్లభరెడ్డి, రామేశ్వరిమట్టారెడ్డి, ముంగి శివమారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చినవీరయ్య, వంశీ, నర్సింగు విజయ్‌కుమార్, గడ్డం గోవిందరెడ్డి, మంగ్యా, గంగుల శ్రీనివాస్, బుర్రి వెంకన్న, మల్లారెడ్డి, విశ్వనాధుల రమేష్, శివ పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ మహానేత వాజపేయి



వాజపేయి జయంతి దేవరకొండలో సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

దేవరకొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): దేశం గర్వించదగ్గ మహానేత మాజీ ప్రధాని వాజపేయి అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని ది వంగత అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం బీజేపీ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించి మాట్లాడారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యమిచ్చి ప్రధానమంత్రి పదవిని తృణపాయంగా వదిలేసిన మహానేత వాజపేయి అని కొనియాడారు. భారత ప్రధానిగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. భారతీయ జనతాపార్టీ ఈ స్థాయిలో ఉండడానికి వాజపేయి కారణమన్నారు. ప్రధానిగా దేశ సమగ్ర అభివృద్ధికి ముందు చూపుతో కృషి చేశారని, ఆ యన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూటుపల్లి రవికుమార్, కర్నాటి సురేష్, చనమోని రాములు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, వనం శ్రీనివాస్, అప్పల అజయ్, గాజుల రాజేష్, అంకూరి నర్సింహా, జల్దా భాస్కర్, భిక్షపతి, బెలిద మాధవి, రెడ్డిశంకర్ పాల్గొన్నారు.

● రోడ్డు వెంట వాహనం నిలిపివేయడంతో..



నల్లగొండ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు డ్రైవర్ సలీంబాషా తన 30 ఏళ్ల సర్వీసులో ఉత్తమ డ్రైవర్‌గా ఎన్నో అవార్డులు అందుకున్నాడు. కానీ ఇటీవల జరిగిన మొదటి ప్రమాదంలోనే స్టీరింగ్‌పైనే తలవాల్చి ప్రాణాలొలిదిలాడు. దండుమల్కాపురం వద్ద రోడ్డు పక్కన నిర్లక్ష్యంగా నిలిపిన లారీని బస్సు ఢీకొనడంతో ఆయన మృతి చెందాడు. ఈ ఘటనలో ఆయనతో పాటు మరో 10 మంది గాయపడ్డారు. ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో సలీంబాషా నిత్యం ప్రయాణించే రోడ్డుపైనే ప్రాణాలు వదలాల్సి వచ్చింది.

● ప్రమాదమని తెలిసినా.. కిలోమీటరు రాంగ్‌రూట్‌లో

నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై పలుచోట్ల క్రాసింగ్‌లు ఏర్పాటు చేయలేదు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులో రోడ్డుకు ఒకవైపే 13 రైస్‌మిల్లులు, 4 పెట్రోల్ బంక్‌లు, పలు ఇటుకబట్టీలు ఉండడంతో నిత్యం పెద్దసంఖ్యలో వాహనాలు యూటర్న్ తీసుకుని రాకుండా రాంగ్‌రూట్‌లో వస్తుంటాయి. సుమారు కిలోమీటర్ మేర ఎలాంటి క్రాసింగ్ లేకపోవడంతో రాంగ్‌రూట్‌లో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో రాత్రి వేళల్లో భారీ వాహనాల లైటింగ్ కారణంతో ఎదురు వాహనాన్ని గుర్తించలేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

● అతివేగం తీసిన ప్రాణం



మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన అంజయ్య ద్విచక్రవాహనంపై హైదరాబాద్ నుంచి చింతపల్లి వైపునకు వెళ్తున్నాడు. గొడుకొండ్ల రిజర్వాయర్ సమీపంలో కారు డ్రైవర్ అతివేగంతో వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో అంజయ్య అక్కడికక్కడే మృతి చెందారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు హైవేపై జరుగుతున్నాయి. చింతపల్లి మండలంలో 35 కిలోమీటర్లు విస్తరించి ఉన్న సాగర్-హైదరాబాద్ హైవేపై ఇలాంటి ప్రమాదాలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి.

వాహ నసనం

- ఉమ్మడి జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదకరంగా ప్రయాణం
- రహదారిపైనే నిలుపుతున్న వాహనాలు
- డ్రైవర్ల నిర్లక్ష్యంతో పోతున్న ప్రాణాలు

ఎక్కడపడితే అక్కడే



కోదాడ-జడ్చర్ల రాష్ట్ర రహదారిపై చిలుకూరు మండలం బాలాజీనగర్‌లో రోడ్డు పక్కన నిలిపిన లారీ, ఆటోలు, మలుపు వద్దే రోడ్డు దాటేందుకు ఇచ్చిన మార్గం



కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద తరుచూ ప్రమాదాలు జరిగే చోటు

చౌటుప్పల్ రూరల్ : హైదరాబాద్-విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారిపై ప్రధాన మండలాల్లో యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం ఒకటి. ఈ మండల పరిధిలోని తుప్రాన్‌పేట నుంచి గుండ్లబావి వరకు 27కిలోమీటర్ల మేర హైవే విస్తరించి ఉంది. రహదారి వెంబడి ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపైనే హోటళ్లు ఉండడం, టిఫిన్, భోజనాల కోసం రోడ్డు పక్కన వాహనాలు నిలుపుతున్నారు. లింగోజిగూడెం, చౌటుప్పల్, ఎల్లగిరి, దండుమల్కాపురం ప్రాంతాల్లో వాహనాలు ఎక్కువగా రోడ్లపైన నిలుపుతున్నారు. రోడ్డు పక్కన నిలిచి ఉన్న వాహనాలను వెనుక వైపు నుంచి వచ్చే వాహనాలను గమనించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రధాన రహదారులు నిత్యం నెత్తురోడుతున్నాయి. ఈ రహదారుల వెంట హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాలు ఎక్కువ. దీంతో వాహనదారులు సేదతీరేందుకు, తినేందుకు వెళుతూ రహదారిపై వాహనాలు నిలుపుతున్నారు. దీంతో అతివేగంతో వస్తున్న వాహనాలు నిలిపిన వాహనాలను గుర్తించలేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బుధవారం 'ఆంధ్రజ్యోతి' బృందం ఉమ్మడి జిల్లాలోని హైవేలను పరిశీలించగా రహదారుల వెంట నిలిపిన వాహనాలు కనిపించాయి. పోలీసులు పెట్రోలింగ్ కొన్నిచోట్ల చేస్తున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు.

కనిపించని పెట్రోలింగ్

చౌటుప్పల్ జాతీయ రహదారిపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెండు పెట్రోలింగ్ వాహనాలు ట్రాఫిక్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మరో పెట్రోలింగ్ వాహనాలు జాతీయ రహదారికి తిరగడానికి కేటాయించారు. హైవేపై ఏదో ఒక చోట పెట్రోలింగ్ వాహనాలు నిలిపి తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. రోడ్ల వెంట నిలిపిన డ్రైవర్లను చూసీచూడనట్లు వదిలేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

కోదాడ : కోదాడ- జడ్చర్ల రాష్ట్ర రహదారిపై అతివేగంతో కూడిన డ్రైవింగ్, రహదారిపై వాహనాలను నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చిలుకూరు మండలంలో బాలాజీనగర్ నుంచి ముక్త్యాల కాల్వ వరకు ఎనిమిది కిలోమీటర్ల హైవే ఉంది. కొత్తగా నిర్మించిన రహదారిపై డివైడర్ లేకపోవడం, డివైడర్లు, ప్రధానజంక్షన్ల వద్ద సూచిక బోర్డులు లేకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలంలో రాయినిగూడెం బ్రిడ్జి నుంచి ఎల్‌బీనగర్ వరకు 14 కిలోమీటర్ల రహదారి ఉండగా ఈ ఏడాదిలో 23 ప్రమాదాలు జరగ్గా అందులో 11మంది చనిపోయారు. 15 మంది క్షతగాత్రులయ్యారు. ప్రధానంగా రాయినిగూడెం, అప్పన్నపేట, అప్పిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు, ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రమాదాలు జరుగుతున్నాయి. హుజూర్‌నగర్ పరిధిలో నాలుగు ప్రమాదాలు జరగ్గా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణంలోని కోదాడ- జడ్చర్ల(167) రాష్ట్ర రహదారిపై ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి. కోదాడ రోడ్డులోని విఘ్నేశ్వర దేవాలయం, లారీఅసోసియేషన్, ఓ వాహన షోరూం ఎదుట, మల్లన్ననగర్ ఎదుట, మునిసిపల్, మండల పరిషత్ కార్యాలయాల ఎదుట వాహనాలను తరచూ నిలిపివేస్తున్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలను ఈ నిలిపి ఉన్న వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ద్విచక్రవాహనాల నుంచి పెద్ద వాహనాల వరకు రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఇటీవల పార్కింగ్ చేసిన వాహనాన్ని వెనుక నుంచి ఢీకొనగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. మునిసిపల్ కార్యాలయం ఎదుట ఒక వ్యక్తి బైక్‌పై వెళ్తూ వాహనాలు పార్కింగ్ చేయడంతోనే డివైడర్‌ను ఢీకొట్టారు. తలకు తీవ్రగాయమై అపస్మారక స్థితికి వెళ్లాడు.

పెద్దఅడిశర్లపల్లి: నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలంలో కోదాడ-జడ్చర్ల రహదారి 13 కిలోమీటర్ల దూరం విస్తరించి ఉంది. ఈ రహదారిపై అంగడిపేట చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో భారీ వాహనాల వేగానికి అదుపు లేకుండాపోతుంది. అంతే కాకుండా వాహనాలు ఎక్కడపడితే అక్కడే నిలిపేస్తున్నారు. రద్దీతో ఉండే ఈ రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలతో ప్రయాణం నరకంగా మారుతోంది. కూతవేటు దూరంలో పోలీస్‌స్టేషన్ ఉన్నా హైవేపై వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. పెట్రోలింగ్ వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.



అంగడిపేట ఎక్స్‌రోడ్డు వెంట నిలిపిన వాహనాలు



సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రమాదకర మలుపులు

ఆంధ్రజ్యోతి పరిశీలన



హుజూర్‌నగర్ పట్టణంలోని కోదాడ రోడ్డు వెంట నిలిపిన వాహనాలు

● కొండమల్లేపల్లి కూడలిలో...

కొండమల్లేపల్లి: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో హైదరాబాద్-సాగర్ హైవే 15 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మల్లేపల్లి నాలుగు రోడ్ల కూడలి కావడంతో తీవ్రరద్దీ ఉంటుంది. రోడ్లపై ఆటోలు, ఇతర వాహనాలు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చౌరస్తాలో పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించకపోవడం, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడం, వాహనాల అతివేగం నిర్లక్ష్యం ప్రమాదాలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.

చింతపల్లి: నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి మాల్ నుంచి చింతపల్లి మండల కేంద్రంతో పాటు తీదేడు(వెంకటంపేట) వరకు సుమారు 35 కిలోమీటర్ల మేర మూలమలుపులతో విస్తరించి ఉంది. అధికారులు రోడ్డుపై ఎలాంటి ప్రమాదనివారణ, సూచికబోర్డులు ఏర్పాటు చేయలేదు. వాహనాదారులు అతివేగంగా నడపటంతో ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ క్రమంలో రోడ్డు వాహనాలను ఢీకొని ప్రమాదాలు జరుగుతునన్నాయి. ఎస్‌ఐ యాదయ్య నేతృత్వంలో మండల కేంద్రంలో సాయిబాబ గుడితో పాటు, గొడకొండ్ల చెక్‌పోస్టు, కుర్మేడ్, వింజమూర్, నసర్లపల్లి, విరాట్‌నగర్ కాలనీ, మదనాపురం సమీపంలో స్పీడ్‌బ్రేకర్స్ ఏర్పాటుచేశారు.



కొండమల్లేపల్లిలోని నాలుగు రోడ్ల చౌరస్తా

ఉమ్మడి జిల్లా సరిహద్దులో

కోదాడరూరల్: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లాలో చివరగా ఉన్న కోదాడ మండలంలో పలు చౌరస్తాలు, మలుపులు ప్రమాదాలకు అలవాలంగా నిలుస్తున్నాయి. రామాపురం క్రాస్‌రోడ్డు నుంచి కొమరబండ వరకు 15 కిలోమీటర్ల పరిధిలోని ఈ హైవేపై నవంబరు 20 నుంచి నెల వ్యవధిలో 13 ప్రమాదాలు జరగ్గా అందులో నలుగురు మృతి చెందారు. 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఎక్కువగా ప్రమాదాలు కొమరబండ-దుర్గాపురం రోడ్డు జంక్షన్ వద్ద జరుగుతున్నాయి. జాతీయ రహదారి నుంచి కోదాడకు వచ్చేందుకు అండర్‌పాస్ వంతెన లేకపోవడంతో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి సమయాల్లో జరుగుతున్నాయి.

- కొమరబండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లాలంటే జాతీయరహదారిని దాటిల్సిన పరిస్థితి. విజయవాడ వైపు నుంచి కోదాడ పట్టణంలోకి రావాలంటే జాతీయ రహదారిని దాటాలి. ఈ క్రమంలో పాదాచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.
- రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద రామాపురం, కూచిపూడి, రెడ్లకుంట, దొండపాడు వెళ్లాలంటే నాలుగు గ్రామాల ప్రజలు హైవేను దాటాల్సి ఉంటుంది. ఇక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో రాకపోకలు రెండువైపులా ఉండడం, ట్రాన్స్‌పోర్టు ఆఫీసులు ఎక్కువగా ఉండడంతో అనేక మంది మృత్యువాతపడ్డారు.
- దోరకుంట దగ్గరలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర, చిమిర్యాల బ్రిడ్జి వద్ద, రామాపురం క్రాస్‌రోడ్డులోని సర్వీస్ రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల వెనుక నుంచి వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి.
- ఇటీవల దోరకుంట వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ట్యాంకర్ పెద్దశబ్దాలతో పేలిపోయింది. దీంతో పక్కన వెళ్లే వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం...



జాతీయ రహదారిపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. ఎక్కువగా దుర్గాపురం, రామాపురం క్రాస్‌రోడ్డు, కొమరబండ వద్ద వాహనాలు నిలిపి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నిలిపే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. చెక్‌పోస్టు వద్ద ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు పోలీసులు చేపట్టాం.

- రజితారెడ్డి, కోదాడ రూరల్ సీఐ

హైవేపై పెట్రోలింగ్ వాహనాలు మచ్చుకు కూడా కనిపించడం లేదని వాహనదారులు తెలిపారు.

ఇదిలాఉండగా కొమరబండ, కట్టకొమ్మగూడెం బైపాస్, దుర్గాపురం, రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా ఇటీవల ప్రారంభమయ్యాయి.



ప్రమాదాల నివారణకు కొమరబండ క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్స్

ఈ ఏడాదిలో 60 మందికి పైగా...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులపై ఈ ఏడాదిలో 110 ప్రమాదాలకు పైగా చోటుచేసుకున్నాయి. ఇందులో 60 మందికి పైగా మృత్యువాతపడ్డారు. 100 మందికి పైగా క్షతగాత్రులయ్యాయి. చిన్న వాహనదారుల ప్రమాదాలు పోలీసుల ఖాతాల్లోనూ చేరడం లేదు.



హైవే నిర్వహణ అస్తవ్యస్తం

● ఎక్కడి చెత్త అక్కడే

కేతేపల్లి : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి నిర్వహణ ఆరు నెలల నుంచి అస్తవ్యస్తంగా మారింది. 2011-12లో ఈ రహదారి విస్తరణ పనులు పూర్తి చేసిన జీఎమ్మార్ సంస్థ గత ఆరు నెలల క్రితం వరకూ ఈ రహదారిపై టోల్ వసూలు, రహదారి నిర్వహణ పనులు చూసేది. ఆరు నెలల క్రితం రహదారి నిర్వహణ, టోల్ వసూలు నుంచి జీఎమ్మార్ తప్పుకోవడంతో టోల్ వసూలు, రహదారి నిర్వహణలను ఎన్‌హెచ్ఏఐ వేర్వేరు సంస్థలకు తాత్కాలిక ప్రాతిపదికన అప్పగించింది. నాటి నుంచి ఈ హైవే నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. ఈ క్రమంలో రహదారిపై ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలిపి వేస్తున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. ఏదైనా వాహనం పాడై రోడ్డుపై నిలిచిపోతే గతంలో హైవే పెట్రోలింగ్ వాహనం సదరు వాహనాన్ని రోడ్డు పక్కకు తరలించేది. ఇతర వాహనాలు దానికి ఢీకొని ప్రమాదాలు జరగకుండా నివారించే చర్యలు తీసుకునేది.

ప్రస్తుతం అలాంటిదేమీ లేకపోవడంతో డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుతున్నారు. హైవేపై డివైడర్ల వెంట, వైవే వెంట గల గ్రామాల్లోని సర్వీసు రోడ్లపైన పేరుకపోయిన ఇసుక, మట్టిని తొలగించే వారు సైతం లేకుండాపోయారు. దీంతో హైవే, గ్రామాల్లోని సర్వీసు రోడ్డు మట్టిరోడ్లను తలపిస్తున్నాయి. హైవేపై ఎడమ వైపున ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు గల రోడ్డు పూర్తిగా మట్టితో నిండిపోయి బ్రైక్ వేస్తే వాహనాలు జారి పడిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే రహదారిపై ఇరువైపులా ప్రయాణించే వాహనాల హెడ్‌లైట్ల వెళుతూ రాత్రివేళల్లో ఎదుటి వాహనాలపై పడకుండా ఉండేందుకు హైవే మధ్యలో గల డివైడర్‌పై పెంచిన పూల మొక్కలకు నీరు పోసేవారు లేకపోవడంతో పెద్ద ఎత్తున మొక్కలు ఎండిపోతున్నాయి.

మొక్కలు ఎండిపోయి



హైదరాబాద్-విజయవాడ హైవేపై పర్యవేక్షణ కొరవడటంతో ఎండిపోయిన మొక్కలు. ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల వెలుతురూ పడి వాహనాలు ప్రమాదబారిన పడుతున్నాయి.

అమ్మో...హైదరాబాద్-వరంగల్ హైవే



భువనగిరి పట్టణ బైపాస్‌రోడ్డుపై నిలిపిఉన్న భారీ వాహనం

భువనగిరి టౌన్: యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణ పరిధిలోని నాలుగు కిలోమీటర్ల మేర విస్తరించిన హైదరాబాద్-వరంగల్ జాతీయరహదారి ప్రమాదాలకు నెలవుగా మారింది. ఈ ఏడాదిలో 29 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 11 మంది మృతి చెందారు. 40 మంది వరకు గాయపడ్డారు. సింగన్నగూడెం చౌరస్తా, రామకృష్ణాపురం క్రాస్‌రోడ్, రేణుక ఎల్లమ్మ, స్వర్ణగిరి ఆలయాల జంక్షన్, డాల్ఫిన్ హోటల్ ప్రమాదాలకు కేంద్రాలుగా ఉన్నాయి. తాజాగా ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. రహదారి పక్కనే పలు కారణాలతో ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేస్తుండడం, రాంగ్ డ్రైవింగ్ మితిమీరిన వేగం, తదితర కారణాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దశలవారీగా పెట్రోలింగ్, నిర్వహిస్తున్నా ప్రమాదాలు తగ్గడం లేదు.

బీబీనగర్: హైదరాబాద్-వరంగల్ జాతీయరహదారిపై ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు అంతంత మాత్రమే. బీబీనగర్ బైపాస్ రోడ్డులోని బ్యాంకు సర్కిల్, ఎయిమ్స్ సర్కిల్, కొండమడుగు మెట్టు సర్కిల్ అత్యంత ప్రమాదకర ప్రదేశాలుగా మారాయి. గతేడాదిలో 16 భారీ ప్రమాదాల్లో 18మంది మృతి చెందగా 22 సాధారణ ప్రమాదాలలో 27మంది క్షతగాత్రులయ్యారు. ఈ ఏడాదిలో 16 భారీ ప్రమాదాల్లో 16మంది మృతి చెందగా 27 సాధారణ ప్రమాదాలలో 33మంది క్షతగాత్రులయ్యారు. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి సమయాల్లోనే జరుగుతున్నాయి. హైవేపైన నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలిపి ఉంచడంతో ఆదమరిచి, అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ వాటిని ఢీకొట్టి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అతి వేగం, మద్యం సేవించి, నిద్రలేమితో వాహనాలు నడిపి ప్రమాదాలు కొన్ని తెచ్చుకుంటున్నారు. బీబీనగర్ బైపాస్ రోడ్డుతో పాటు ఏయిమ్స్, కొండమడుగు మెట్టు సర్కిళ్ల వద్ద వేగ నియంత్రణ చర్యలు లేక వాహనాలు యూటర్న్‌లు చేసుకుంటున్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి.



నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై ప్రమాదాలకు నిలయంగా ఉన్న శెట్టిపాలెం క్రాస్‌రోడ్డు

ఒక్క మండలంలో ఏడాదిలో 9 మంది

వేములపల్లి: నల్లగొండ జిల్లా పరిధిలో నార్కట్‌పల్లి నుంచి దామరచర్ల మండలం వరకు విస్తరించి ఉన్న నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు 92 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రోడ్డు నిర్మాణ సమయంలో మూలమలుపుల వద్ద, రహదారికి చేరుకొనే పలు రోడ్ల వద్ద సాంకేతిక జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో వేముపల్లి మండలంలో 18 ప్రమాదాలు చోటుచేసుకోగా 9 మంది మృత్యువాతపడ్డారు.


ప్రమాదాలకు నిలయంగా మలుపులు

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామశివారులోని క్రాస్ రోడ్డు, బుగ్గబావిగూడెం గంగదేవరగుట్ట సమీపంలోని మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. శెట్టిపాలెం క్రాస్ రోడ్డు సమీపంలో టీమారం- సూర్యాపేట రహదారి, నార్కట్‌పల్లి-అద్దంకి రహదారికి అనుసంధానం చేయడంతో ఆయా గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో నిత్యం వాహనాలు నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై చేరుకుంటాయి. ఈ క్రమంలో రహదారిపై వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి వాటిని ఢీకొట్టడంతో పలువురు వాహనదారులు మృత్యువాత పడిన సంఘటనలు లేకపోలేదు. అన్నపురెడ్డిగూడెం స్టేజీ సమీపంలో సైతం పలు వాహనాలు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో సైతం మలుపు ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఇళ్లను తొలగించకుండా రోడ్డుకు ఆనుకుని ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. దామరచర్ల, మాడ్గులపల్లి, తిప్పర్తి మండల కేంద్రాల్లోని పలు హోటళ్ల వద్ద, రాళ్లవాగుతండా సమీపంలోని దాబా వెంట, వెంట పలు వాహనాలను రోడ్డుపైనే నిలపడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి.

హోటళ్ల వద్ద నిలుపుతున్న వాహనాలు

నార్కట్‌పల్లి: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారితో పాటు నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారి కూడా ఇక్కడి నుంచి ప్రారంభమవుతోంది. ఇరు రహదారులకు ఇరువైపులా ఉన్న హోటళ్ల వద్ద వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. దగ్గరకు వచ్చే వరకు కూడా అవి కన్పించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

సర్వీస్ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు



నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై సర్వీస్‌రోడ్డు ఏర్పాటుచేయాల్సి ఉంది. దీంతో గ్రామంలో ఇప్పటికే 10మంది మృత్యువాతపడ్డారు. అయినా రోడ్డును ఏర్పాటుచేయలేదు. సర్వీస్‌రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

పుట్టల వెంకటేశ్వర్లు, వేములపల్లి

పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం



బైపాస్‌రోడ్డుపై ప్రమాదాల నివారణకు క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. రహదారి పక్కన నిలిపి ఉండే వాహనాలను తరలిస్తున్నాం. ప్రమాదాలకు నెలవుగా గుర్తించబడిన కేంద్రాల వద్ద వాహనాల సంచారం అధికంగా ఉండే రోజులలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారు.

కే సురేష్‌కుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్

అండర్ బ్రిడ్జితో ప్రమాదాల నివారణ



అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంతోనే జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం. ఈ మేరకు ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి కృషి ఫలితంగా సింగన్నగూడెంతో పాటు నాలుగు ప్రాంతాల్లో అండర్ పాస్‌ల బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రతిపాదిత పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

ఎండీ అతహర్, కాంగ్రెస్ నాయకులు, భువనగిరి.

ప్రమాదాల నివారణకు చర్యలు



హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. హైవేపై ఎప్పటికప్పుడు పెట్రోలింగ్, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నాం. ప్రమాద ప్రదేశాలలో సర్కిళ్ల వద్ద హెచ్చరిక సూచికలు, స్పీడ్ ఇండికేటర్స్ ఏర్పాటుచేశాం. రాత్రివేళ హైవేపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రభాకర్ రెడ్డి, హెచ్ఎస్‌వో బీబీనగర్

శెట్టిపాలెం వద్ద నిరంతర పర్యవేక్షణ

నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. శెట్టిపాలెం శివారులోని మిల్లుల వద్ద రాంగ్‌రూట్‌లో వాహనాలు వెళ్లకుండా నిత్యం పర్యవేక్షణ చేపడుతున్నాం. రహదారిపై వాహనాలు నిలపకుండా అవగాహన కల్పించడంతోపాటు ఎప్పటికప్పుడు రహదారిపై గస్తీ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నాం.

డీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ, వేములపల్లి

విద్యుదాఘాతంతో రైతు మృతి


శంకర్(ఫైల్‌ఫొటో)

డిండి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బావి వద్ద మోటారు ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. బుధవారం నల్లగొండ జిల్లా డిండి మండలం కొత్తతండాలో ఈ ఘటన జరిగింది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం...తండాకు చెందిన జటావత్ శంకర్(40) ఉదయం పొలానికి వెళ్లాడు. మోటర్ ఆన్ చేస్తుండగా వర్షానికి స్టార్టర్ తడిసి ఎర్త్ కావడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలో ఉన్న రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శంకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ దవాఖానాకు తరలించారు. శంకర్ భార్య శాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుల మధ్య మాటామాటా పెరిగి..

● గుంపుగా కొట్టిన యువకులు ● సినిమా ఫైట్‌ను తలపించేలా హంగామా


గాయపడిన మహేష్

దేవరకొండ, డిసెంబరు 25 (ఆంధ్ర జ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలోని తాటికోలు గ్రామంలో యువకుల మధ్య గ్యాంగ్‌వార్ నడిచింది. కొందరు యువకులు సినిమా ఫైట్‌ను తలపించేలా హంగామా సృష్టించారు. ఈ ఘటనలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్‌కు తర లించారు. దేవరకొండ సీఐ నర్సింహులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తాటికోలు గ్రామంలో ఈ నెల 21న (శనివారం) రాత్రి 11 గంటల సమయంలో పల్సా మహేష్ అనే యువ కుడు ఇంటి వద్ద నిలబడి ఉండగా, అదే గ్రామానికి చెందిన రమేష్, అరవింద్, ఫయాజ్‌తోపాటు మరో ఆరుగురు యువకులు మూడు ద్విచక్ర వాహనాలపై వచ్చి మహేష్‌తో గొడవకు దిగారు. వారి మధ్య ఘర్షణ జరగడంతో మరింత ఉద్రేకానికి గురైన యువకులు వెంట తెచ్చుకున్న కర్రలతో సినీ ఫక్కీలో మహేష్‌పై దాడి చేశారు. దీంతో మహేష్ అక్కడే కుప్పకూలిపోయాడు. యువ కుడి అరుపులు, కేకలు విన్న గ్రామస్థులు, మహేష్ తండ్రి సత్యం వెంటనే అక్కడికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన మహేష్‌ను హుటాహుటిన ఆటోలో దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మహేష్ తలకు తీవ్రగాయం కావ డంతో డాక్టర్లు చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మహేష్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తన కుమారుడిపై గ్రామానికి చెందిన రాకేష్, అరవింద్, ఫయాజ్, అనిల్, నవీన్, వంశీతోపాటు మరో ముగ్గురు దాడి చేశారని మహేష్ తండ్రి సత్యం ఆదివారం దేవరకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చిన్న గొడవలే ఘర్షణకు కారణమని మహేష్‌పై దాడి చేసినవారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

ప్రయాణికుల్లా బస్సుల్లో ఎక్కి..

● గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురి అరెస్టు


పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు

చౌటుప్పల్ రూరల్ డిసెంబరు25 (ఆంధ్ర జ్యోతి): ప్రయాణికుల్లా ఎక్కి బస్సుల్లో గంజాయి సరఫరా సరఫరా చేస్తున్న ముఠాను యాదాద్రిభువనగిరి జిల్లా పోలీ సులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి 14కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లికి చెందిన చల్లూరి నాగ వెంకటకృష్ణవేణి ఆలియాస్ దేవి ఆలియాస్ శ్రీదేవి(39) అడ్లూరి ప్రసాద్(29) కిమిడి ప్రశాంత్(25)లు ముఠాగా ఏర్పడి కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నారు. విశాఖపట్టణానికి చెందిన మత్స్యం ప్రసాద్ అనే గంజాయి సప్లయ్ దారుడి నుండి 14కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. హైదరాబాద్‌లో త్రిబువన్ గోపాల్‌కు విక్రయించడానికి సోమవారం బస్సులో బయలుదేరారు. కారులో ప్రయాణిస్తే తనిఖీలు ఉంటాయని భావించి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారు. విశాఖపట్నం నుంచి ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తూ వచ్చారు. మంగళవారం రాత్రి చౌటుప్పల్ బస్ స్టేషన్లో దిగి హైదరాబాద్‌కు బస్సు ఎక్కడానికి యత్నిస్తుండగా సమాచారం అందుకున్న రాచకొండ ఎస్వోటీ, స్థానిక పోలీసులు రెడ్ హ్యాండెడ్ ముగ్గురిని పట్టుకున్నారు. రూ.4లక్షల విలువ గల 14 కేజీల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి బుధవారం చౌటుప్పల్ కోర్టులో హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ముగ్గురు నిందితులను నల్లగొండ జైలుకు రిమాండ్‌కు తరలించారు. కేసు మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. కాగా కృష్ణవేణిపై గతంలో మూడు గంజాయి విక్రయం కేసులో నిందితురాలుగా ఉన్నారు. ప్రసాద్‌పై ఒక కేసు నమోదైంది.

పశువుల పాకలో 'బాలామృతం'

● యాదాద్రిభువనగిరి జిల్లాలో నలుగురు అంగన్‌వాడీ టీచర్ల సస్పెన్షన్


భువనగిరిలోని పశువుల పాకలో లభించిన బాలామృతం బస్తాలు

భువనగిరి (కలెక్టరేట్), మోత్కూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలకు ఇవ్వాల్సిన బాలామృతాన్ని పక్కదారి పట్టించిన నలుగురు అంగన్‌వాడీ టీచర్లను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు బుధవారం సస్పెండ్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. భువనగిరి పట్టణ సమీపంలోని చీమల నరేష్‌కు చెందిన పశువులపాక వద్ద 9బస్తాల (180 కిలోలు) బాలామృతం ఉన్నట్లు సమాచారం మేరకు ఎస్‌వోటీ పోలీసులు ఈ నెల 10వ తేదీన దాడి చేసి పట్టుకున్నారు. నరేష్ ఇచ్చిన సమాచారం మేరకు మోత్కూరుకు చెందిన అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు సరఫరా చేసే బీసు ప్రశాంత్ ఇంటి వద్ద కూడా 100 కిలోల బాలామృతం, 48లీటర్ల పాలను కూడా స్వాధీనం చేసుకుని జిల్లా సంక్షేమాధికారికి సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు విచారణకు ఆదేశించారు. విచారణలో ఆలేరు ప్రాజెక్టు పరిధిలోని మంతపురి, పుట్టగూడెం, యాదగిరిగుట్ట 3వ అంగన్‌వాడీ కేంద్రం, మోత్కూరు ప్రాజెక్టు పరిధిలోని మోత్కూరు 7వ అంగన్‌వాడీ కేంద్రాల నుంచి బాలామృతం కొనుగోలు చేసినట్లు, నరేష్‌కు విక్రయించినట్లు బీసు ప్రశాంత్ అంగీకరించాడు. దీంతో అధికారులు రికార్డులు తనిఖీ చేయగా, పోషకాహారం పంపిణీకి సంబంధించిన వివరాల నమోదుకు, ఆన్‌లైన్‌లో నమోదుచేసిన వివరాలకు తేడాలు ఉండటాన్ని గుర్తించారు. బాలామృతంతో పాటు పాలు పంపిణీ చేయకున్నా చేసినట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో నిర్ధారణ అయింది. నివేదిక మేరకు నలుగురు అంగన్‌వాడీ టీచర్లను విధుల నుంచి తాత్కాలికంగా తప్పించినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పెండింగ్ మార్కెట్ కమిటీలపై ఉత్కంఠ!



(5వ పేజీ తరువాయి)

అనుచరుడు బహిరంగంగానే తనకు పదవులు ప్రధానం కాదని, కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమని పేర్కొంటూ వాడివేడి వ్యాఖ్యలు చేయడం చర్చకు దారితీసింది. ఈ కమిటీ చైర్మన్ వ్యవహారం రాష్ట్రస్థాయి నేతల వరకు వెళ్లిందని, ఏ సమయంలో ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచి చూడాల్సిందేననే అభిప్రాయం వెల్లడవుతోంది.

కోదాడ, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీల కోసం కొనసాగుతున్న కసరత్తు

సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ మార్కెట్ కమిటీల నియామకానికి తీవ్ర కసరత్తు కొనసాగుతోంది. ఇక్కడ కమిటీల్లో చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులతో పాటు డైరెక్టర్ పదవులకోసం ఆశావహులు భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌కు సిఫార్సు చేసుకుంటున్నారు. కోదాడ మార్కెట్ చైర్‌పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్‌కావడంతో ఆ వర్గానికి చెందిన కీలకనేతలు పదవి ఆశిస్తున్నారు. ప్రధానంగా నడిగూడెం మాజీ జడ్పీటీసీ ఏపూరి సుధీర్ సతీమణి తిరుపతమ్మతోపాటు, నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి పేర్లపై చర్చ సాగుతోంది. హుజూర్‌నగర్ మార్కెట్ చైర్‌పర్సన్ పదవికి సీనియర్ నాయకుల నడుమ తీవ్ర పోటీ నెలకొంది. హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ సతీమణి రాధికా దేశ్‌ముఖ్‌తోపాటు, మఠంపల్లి మాజీసర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్‌రెడ్డి, హుజూర్‌నగర్ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి సతీమణి చక్కెర సైదమ్మ మధ్య పోటీ నెలకొంది. ఈ ముగ్గురూ మంత్రికి సన్నిహితులే కావడంతో పదవి ఎవరికి దక్కుతుందనే అంశం ఆసక్తికరంగా మారింది. చైర్మన్, వైస్‌చైర్మన్ పదవుల ఎంపికతోపాటు ఆయా డైరెక్టర్ల పదవులకు ఎవరిని ఎంపికచేయాలనే విషయంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ఇప్పటికే కసరత్తు కొనసాగిస్తున్నారని, వివాదాలకు తావులేకుండా పనిచేసే నాయకులకు పదవులిచ్చారనే సంకేతాలిచ్చేలా ఎంపిక ఉంటుందని ముఖ్యనాయకులు పేర్కొంటున్నారు.

కొత్త, పాత నేతల నడుమ

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. ఈ చైర్‌పర్సన్ పదవి విషయంలో పార్టీలో పాత నాయకులు, కొత్తనాయకుల నడుమ వివాదం నెలకొనడంతో ఎంపిక పెండింగ్‌లో పడింది. తొలుత చైర్‌పర్సన్‌గా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య సతీమణి రామతార, వైస్‌చైర్మన్‌గా రాజగోపాల్‌రెడ్డిని నియమించాలని నిర్ణయించారు. అయితే కొత్త, పాత వివాదం తలెత్తడంతో ఆ తర్వాత పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ సతీమణి చామంతితోపాటు అర్వపల్లి మండలానికి చెందిన అభిషేక్‌రెడ్డి కుటుంబీకుల పేర్లు తెరమీదకొచ్చాయి. పాత, కొత్త నేతల నడుమ చైర్‌పర్సన్ పదవికోసం పోటాపోటీ నెలకొనడంతో ఇటీవల అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా ఏకాభిప్రాయానికి వచ్చారని, త్వరలో ఉత్తర్వులు వస్తాయని చెబుతున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, చైర్మన్లు

నల్లగొండ	జూకూరి రమేష్
దేవరకొండ	జమున మాధవరెడ్డి
మాల్	దొంతం అలివేలు సంజీవరెడ్డి
హాలియా	తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి
నిడమనూరు	అంకతి సత్యం
చిట్యాల	నర్ర వినోద మోహన్‌రెడ్డి
నకిరేకల్	గుత్తా మంజుల మాధవరెడ్డి
శాలిగౌరారం	పాదూరి శంకర్‌రెడ్డి
తుంగతుర్తి	తీగల గిరిధర్‌రెడ్డి
నేరేడుచర్ల	బెల్లంకొండ విజయ
భువనగిరి	కనుకుంట్ల రేఖ బాబూరావు
ఆలేరు	పి.జ్యోతిరెడ్డి
మోత్కూరు	నూనెముంతల విమల వెంకటేశ్వర్లు
వలిగొండ	భూక్యా భీమా నాయక్

దైవ దర్శనానికి వచ్చి వెళ్తుండగా దుర్మరణం

● కారు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న వైనం ● విద్యార్థి, డ్రైవర్ మృతి... మరో ఐదుగురికి గాయాలు ● భువనగిరిలో ఘటన


గాయపడిన విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న కానిస్టేబుల్

భువనగిరి టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతిచెందగా, ఐదుగురు గాయపడ్డారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలో ఈ విషాదం నెలకొంది. పట్టణ ఎస్ఐ కుమారస్వామి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్ రామంతపూర్‌కు చెందిన ఇంటర్ చదువుతున్న ఆరుగురు విద్యార్థులు బుధవారం ఉదయం కారులో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చారు. మధ్యాహ్నం 2గంటల సమయంలో తిరుగు ప్రయాణమయ్యారు. కారు భువనగిరి బైపాస్ రోడ్డు టీచర్స్ కాలనీ సమీపంలో అదుపుతప్పి టీచర్స్ కాలనీ అండర్‌పాస్ బ్రిడ్జిపై అదుపు తప్పి పల్టీలు కొడుతూ చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి తేరాల యశ్వంత్(17), డ్రైవర్ అబ్దుల్ సుఫియాన్(35) అక్కడికక్కడే మృతిచెందారు. కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులు శ్రీను, సకీబ్ తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులు అర్జున్, నితీష్, మణిజయంత్‌కు స్వల్పగాయాలు కాగా, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేశారు. బోల్తా పడిన కారు చెట్టును ఢీకొని నిలిచిపోగా, కారు డోర్లను పగులగొట్టి అందులోని మృతదేహాలను వెలికితీశారు. పెద్ద శబ్దంతో కారు చెట్టును ఢీకొనడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో మరే వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాలకు గురువారం పోస్టుమార్టం నిర్వహించనున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..



మర్రిగూడ, (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మండలంలోని లెంకలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... నిడమనూరు మండలం మారుపాక గ్రామానికి చెందిన పోలే వంశీ(25) చండూరు మండల కేంద్రంలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి పనిని ముగించుకుని అత్తగారి ఊరు అయిన మర్రిగూడ మండలం మేటిచంద్రాపురం గ్రామానికి వస్తుండగా మండలంలోని లెంకలపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని ఢీకొనడంతో మృతిచెందాడు. వంశీ భార్య మనీషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం పోస్టుమార్టం నిమిత్తం కోసం దేవరకొండ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక



శాలిగౌరారం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన సిలివేరు అజిత్ రాష్ట్ర స్థాయిలో అండర్-18 వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో నల్లగొండ జిల్లా తరఫున అజిత్ పాల్గొననున్నట్లు సీఎం కప్ మండల ఇన్‌చార్జి పీడీ చివుట జ్యోతి తెలిపారు. గతేడాది కూడా స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో జిల్లా జట్టుకు అజిత్ ప్రాతినిధ్యం వహించాడు. ప్రస్తుతం అజిత్ సూర్యాపేటలోని గౌతమి కళాశాలలో సెకండియర్ చదువుతున్నాడు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన అజిత్‌ను అధ్యాపకులు, గ్రామస్థులు, పలువురు అభినందించారు.

ఖోఖో పోటీలకు ఎంపిక

ఆలేరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీలకు ఎంపికయ్యారు. హైస్కూల్ విద్యార్థిని ఆలకుంట్ల వైష్ణవి, దూడల తేజస్వి, వస్పరి జాగృతి ఖోఖో పోటీలు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెడ్‌మాస్టర్ జ్యోతిరాజు, ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ తెలిపారు. ఈ నెల 26 నుంచి 29 వరకు వరంగల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, సంజీవరెడ్డి, రామ్‌చందర్, నసీరోద్దీన్, కాంతరావు, శ్రీనివాస్, కృపాకర్, దయాకర్, సంగీత దీవాకర్ అభినందించారు.

వంగపల్లి క్రీడాకారులు..



యాదగిరిగుట్ట రూరల్, (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి క్రీడాకారులు ఈ నెల 27నుంచి 29వ తేదీ వరకు వరంగల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి సీఎం ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు కేసరీయూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య తెలిపారు. క్రీడాకారులను బుధవారం అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు పంపరి నర్సింగ్‌రావు, ఎస్‌కె సయ్యద్, గొల్లపల్లి వెంకటేష్, ఆదర్శ బాబు, మంగళగిరి నరేష్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

చౌటుప్పల్ రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం శివారులో వ్యవసాయ క్షేత్రంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ మన్మదకుమార్ తెలిపారు. పేకాట రాయుళ్ల నుంచి రూ.6500, 5బైకులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యాదగిరికొండపై భక్తుల సందడి

● నిత్య ఆదాయం రూ.65,39,905 ● స్వామిని దర్శించుకున్న 60వేల మంది భక్తులు ● దర్శనానికి మూడు గంటల సమయం


క్యూలైన్‌లో నిలుచున్న భక్తులు


తిరుప్పావై వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులు

భువనగిరి అర్బన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం బుధవారం భక్తులతో సందడిగా మారింది. మూడు రోజుల పాటు వరుస సెలవులు ఉండడంతో ఉభయ క్యూలైన్లల్లో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు బారులు తీరారు. ఉదయం, సాయంత్రం బ్రేక్ దర్శనం, మధ్యాహ్నం ఆరగింపు సమయంలో క్యూలైన్లు నిలిపివేశారు. సర్వ దర్శనాల ప్రారంభం తర్వాత ఉభయ క్యూలైన్లల్లో సుమారు రెండు గంటల పాటు అధికంగా పోటెత్తాయి. సుమారు 60వేల మంది భక్తులు దర్శించుకు న్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక దర్శనానికి గంటన్నర, ధర్మ దర్శనం మూడు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. కొండపైన, కింద బస్టాండులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులు ఆర్టీసీ బస్సుల్లో కొండపైకి చేరుకొని ఉచిత దర్శనం క్యూ కాంప్లెక్స్‌లకు చేరుకున్నారు. వాహనాలతో కొండపైన, కింద పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. వైకుంఠద్వారానికి ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేశారు. కొండపైన, కింద బస్టాండ్ ప్రాంగణాలు, కొండకింద లక్ష్మీ పుష్కరిణీ, కల్యాణ కట్ట, కొండపైన బస్టాండ్, ప్రాకార మండపాలు, శివాలయం, విష్ణుపుష్కరిణి, ప్రసాద కౌంటర్లు, తీరు వీధులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.65,39,905ల ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం స్పెషల్ సీఎస్ శశాంక్ గోయల్, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతి, గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఉప్పల్, కంటోన్మెంట్ ఎమ్మెల్యేలు బి. లక్ష్మారెడ్డి, గణేష్, మాజీమంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ పూజల్లో పాల్గొన్నారు. వీరికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఈవో ఏ. భాస్కర్‌రావు లడ్డూ ప్రసాదం, స్వామివారి చిత్రం పటాన్ని అందజేశారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు

లక్ష్మీనరసింహస్వామి నిత్య పూజలు వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వామిఅమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్టామూర్తులను అభిషేకరించి తులసీ దళాలతో సహస్రనార్చనలు జరిపారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మం డపంలో స్వామిఅమ్మవారిని అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సే నుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం ముఖ మండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అంకార వెం డిజోడు సేవలు, సహస్రనార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిత్య పూజలు కొనసాగాయి. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్థిని రామలింగేశ్వరస్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలు బుధవారంతో 10వ రోజుకు చేరాయి. పరిమళ మాలలు ధరించి శంకు, చక్ర, గద, కిరీటం కలిగిన రంగనాథస్వామిని కొలిచే పర్వాలను పాశురం పఠించారు.

నేడు ప్రహ్లాదుడు, యాదరుషి మండపాల ప్రారంభం

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం వేడుకల సందర్భంగా భక్త ప్రహ్లాదుడు, యాదరుషీ విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. కొండకింద ప్రదక్షిణ దారిలో ఆలయానికి పడమర దిక్కులో మునీశ్వరుడు యాదరుషీ, భక్త ప్రహ్లాదుడి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు రెండు మండపాలను సుమారు రూ. 7లక్షల నిధులతో ఏర్పాటు చేశారు. స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

ఈత కల్లు తాగి ఆరుగురికి అస్వస్థత

● ఇద్దరి పరిస్థితి విషమం ● నలుగురికి తీవ్ర అస్వస్థత ● చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలింపు


అస్వస్థతకు గురైన మేడిపల్లి భిక్షం, రామచంద్రయ్య, నరేష్

శాలిగౌరారం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఈత కల్లు తాగిన ఆరుగురిలో నలుగురు తీవ్ర అస్వస్థతకు గురికాగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బుధవారం సాయంత్రం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్కకొండారంలో ఈ సంఘటన జరిగింది. గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... పెర్కకొండారం గ్రామానికి చెందిన దుబ్బాక అచ్చయ్య, పాక పిచ్చయ్య, వల్లపు లింగయ్య, మేడిపల్లి భిక్షం, గంట రామచంద్రయ్య, కన్నీబోయిన నరేష్ రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు. మధ్యాహ్నం 3గంటల సమయంలో గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కుమ్మరికుంటవద్ద ఈత కల్లు తాగారు. అనంతరం గ్రామానికి చేరుకోగా సాయంత్రం ఐదు గంటల సమయంలో వీరికి అకస్మాత్తుగా వాంతులు, విరేచనాలు అయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు వారిని నకిరేకల్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. కల్లులో కల్తీ జరగడం వల్లే వాంతులు, విరేచనాలు అవుతున్నట్లు తెలిపారు. దుబ్బాక అచ్చయ్య పాక పిచ్చయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించారు. మిగతా వారు నకిరేకల్ ప్రైవేట్ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

క్లాక్‌టవర్ సెంటర్‌లో వ్యక్తి హల్‌చల్

నల్లగొండ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాకేంద్రంలోని గడియారం సెంటర్‌లో బుధవారం ఓ వ్యక్తి హల్‌చల్ చేశారు. పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సయ్యద్ నదీం అనే వ్యక్తి గొంతు కోసుకోవడంతో తీవ్ర రక్తస్రావం అయింది. దీనిని కొంత మంది యువకులు గమనించి పోలీసులతో పాటు 108కు సమాచారం అంది ంచారు. విషయం తెలుసుకున్న టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని రక్తం కారకుండా తన చేతి రుమాలు కట్టి తన వాహనంలోనే ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తనను కొంత మంది చంపాలని చూస్తున్నారని అందుకే తాను గొంతుకోసున్నట్లు పోలీసులకు తెలిపినట్లు తెలిసింది. కారణాలు విచారణ చేసి రాబట్టడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

గడ్డివాములు దగ్ధం

పెన్‌పహాడ్, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అనాజిపురం గ్రామంలో బుధవారం గడ్డివాములు దగ్ధమయ్యాయి. రైతులు మట్టపల్లి నాగయ్య, మట్టపల్లి చౌడయ్యలకు చెందిన గడ్డివాములకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు గ్రామస్థులు, బాధితులు ఆరోపిస్తున్నారు. మొదట నాగయ్య గడ్డివాము కాలిపోయింది. దాని పక్కన ఉన్న చౌడయ్య గడ్డివాము కూడా కాలిపోయింది. సమాచారం తెలుసుకున్న సూర్యాపేట ఫైర్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ తన సిబ్బందితో మంటలు ఆర్పారు.

ఏసుప్రభు దయా స్వరూపుడు

నార్కట్‌పల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఏసుప్రభువు శాంతి, దయా స్వరూపుడని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నార్కట్‌పల్లిలోని ఎంటీఆర్‌డీఎస్ సంస్థతో పాటు సీజీఎఫ్ చర్చిలో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంటీఆర్‌డీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చీలను రంగురంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరుణ, ప్రేమకు మారుపేరైన ఏసుక్రీస్తు బోధనలు మా నవాళికి సదా ఆచరణీయమన్నారు. ఏసు దీవెనలతో సమాజం బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్టియన్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లల్లో అర్హులైన పేద క్రిస్టియన్లకు కూడా అవకాశం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫాదర్ జూలియన్, పాస్టర్ జ యరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య పాశం శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య వడ్డే భూపాల్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, జెరిపోతుల భరత్, మట్టిపల్లి శ్రీనివా స్, సమద్, ప్రసాద్, సైదులు, సంపత్, రాంబాబు, ఎంటీఆర్‌డీఎ స్ సిబ్బంది రాజు, కుశలవరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.


తెలుగు బాపిస్టు చర్చిలో కేక్ కట్ చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

● **కేతేపల్లి**లో ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తుబోధనలు మానవాళికి అనుసరణీయమని అన్నారు. క్రిస్మస్ వేడుకలను మండలంలో ని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనం గా జరిగాయి. కేతేపల్లి జపమాలమాత చర్చిలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాయపురం పునీత రాయప్ప చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీరేశం, మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజులమాధవరెడ్డి, కొప్పోలులో జరిగిన వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి పాల్గొని గ్రామస్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ శేఖర్, మాజీ జడ్పీటీసీ స్వర్ణలత, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చిన వెంకులు పాల్గొన్నారు.

● **కట్టంగూరు** మండలంలోని పలు గ్రామాల్లో గల చర్చీల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నపురి గ్రామంలోని నిష్కలంకమాత దేవాలయంలో పాదర్ గ్రెగోరీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కొంక ప్రవీణ్, అలెగ్జాండర్, సాంసన్, రాయప్ప, మారయ్య, జోసఫ్, ఆంథోని, పాస్టర్లు మర్రి రాజు, అబ్రామ్, యేసురాజు, యహోవాదాసు, డేవిడ్, యాకుబ్, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● నాంపల్లి మండలంలోని పలు చర్చీల్లో కేకును కట్ చేసి ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల్లో క్రైస్తవులు పాల్గొన్నారు.

● శాలిగౌరారంలోని ప్రేయర్ పవర్ చర్చిలో పాదర్ తాందారి సీమోన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆకారం, వంగమర్తి, ఇటుకులపహాడ్, అంబారిపేట, అడ్లూర్, వల్లాల, భైరవునిబండ, చిత్తలూరు గ్రామాల్లో ప్రార్థనలు నిర్వహించారు.

● **మర్రిగూడ** మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవ సోదరులు చర్చీలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎబినేజర్ ప్రార్థన మందిరం పాస్టర్ ప్రకాష్, అబ్రహం, అర్నాల్డ్, గ్యార ప్రకాష్, డేవిడ్, లవంగి నర్సింహ, సదన్ నాయక్, ప్రభు, నర్సింహ పలువురు పాల్గొన్నారు.

● **కనగల్** ఎక్స్‌రోడ్డులోని అపోస్తుల చర్చీలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ సామ్యేల్‌జేమ్స్ బైబిల్ సూక్తులు చదివి వినిపించారు. మాజీ కోఆప్షన్ ఎండీ హాఫీజుద్దీన్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పగిడిపాటి సత్తయ్య, పరమేష్, జగాల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

● **మునుగోడు** పరిధిలోని కమ్మగూడెం ఏసునామకరణ దే వాలయం (చర్చీ)లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో చర్చీ విచారణ గురువు పాదర్ ధన్‌రాజ్ పాల్గొన్నారు.

● **నకిరేకల్**లోని వివిధ చర్చీల్లో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని నెల్లిబండ గ్రామంలో పాస్టర్ జిల్లా శాంతికుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్‌ను అత్యంత వైభవంగా నిర్వహించారు.


నార్కట్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం


నల్లగొండ క్లాక్‌టవర్ చర్చిలో పాల్గొన్న భక్తులు


నల్లగొండలో గేయాలు ఆలపిస్తున్న భక్తులు


మరియమాత చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

కొనసాగుతున్న షూటింగ్ బాల్ పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి షూటింగ్ పోటీలు రెండోరోజు బుధవారం కొనసాగాయి. జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, ఐలయ్య, ఉపాధ్యక్షుడు గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన వివిధ మ్యాచ్‌లల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేశ నాగేందర్, కార్యదర్శి రజిత పాల్గొన్నారు.

క్రీడలు యువతకు ఎంతో అవసరం

● *డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్*

నల్లగొండ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): యువతకు ప్రస్తుత తరుణంలో క్రీడలు ఎంతో అవసరమని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. ఎన్‌జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కేవీఆర్ కప్ క్రికెట్ పోటీలను బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. యువత ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. క్రీడా పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహ నడకుండా తిరిగి ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వీరబ్రహ్మానందారెడ్డి, సాయి, జహంగీర్ బాబా, అశోక్, విలాల్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్‌తో నూతన శోభ


నల్లగొండ క్లాక్‌టవర్‌లో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సెంట్రల్ లైటింగ్‌తో పట్టణానికి నూతన శోభ సంతరించుకుంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో మునిసిపల్ నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి వెంకట్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు నవీన్‌గౌడ్, ఇబ్రహీం, లక్ష్మి, సమత్, భాస్కర్, మోహన్ బాబు, ముంతాజ్, లక్ష్మి, మహే ష్ తదితరులు పాల్గొన్నారు.


వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం



చిట్యాలలో ముఖ్యమంత్రి, మంత్రుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న మునిసిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ వినోద

చిట్యాల, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి, ఉదయసముద్రం ప్రాజెక్టులకు నిధుల విడుదల చేయడంతో బు ధవారం చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ నర్రా వినోద, వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, జడల చినమల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, కాటం వెంకటేశం, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలి


నిధులను సేకరిస్తున్న సీపీఐ నాయకులు భిక్షంరెడ్డి, నరేష్

మర్రిగూడ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లగొండలో సీపీఐ శత వసంతాల ఆవిర్భావం సందర్భంగా డిసెంబరు 30వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పలు దుకాణాల్లో నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షంరెడ్డి మాట్లాడుతూ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి బూడిద సురేష్, నాయకులు బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్, ఆకుల వెంకట్రామ్, జక్కుల అంజయ్య, మాదగోని నరసింహ, ఈద మారయ్య పాల్గొన్నారు.

శాపల్లిలో గరుడస్తంభం ఊరేగింపు

నార్కట్‌పల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని శాపల్లిలో గరుడస్తంభం ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని కమలాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో నూతన గరుడస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ ఆలయంలో గతంలో ఉన్న గరుడస్తంభం ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్నది. దీంతో వనపర్తి వాస్తవ్యుడు డాక్టర్ మారేడు వెంకట్‌సురేష్ - కల్యాణలక్ష్మీ దంపతులు దాతలుగా నూతన గరుడ స్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. గరుడస్తంభానికి ఊరేగింపులో మహిళలు మంగళహారతులు పట్టారు. అనంతరం మూర్తికుంభ స్థాపన, అధివాస హోమాలు, జలాధివాసం, ధాన్యాధివాసాలను భక్తుల నారాయణ నామస్మరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నర్సింహాచార్యులు, రాకేశాచార్యుల యాజ్ఞీకంలో కొనసాగుతున్న ఈ ప్రతిష్ఠ ఉత్సవాల్లో సిద్ధగోని స్వామి గౌడ్, కర్నాటి ఉపేందర్, నర్సయ్య, శిలిగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నిమ్మనగోటి వెంకన్న, భాషపాక విజయ్, గ్రామస్థులు, శాపల్లి భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

వాజపేయి సేవలు మరువలేనివి

నల్లగొండ, కట్టంగూరు, చిట్యాల, చిటాలరూరల్, మర్రిగూడ, కనగల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి సేవలు మరువలేనివని పలువురు నాయకులు పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ వాజపేయి శత జయంతి వేడుకలను జిల్లాలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా, ప్రధానమంత్రిగా తన ఔన్నత్యాన్ని చాటుకుని దేశ ప్రజల మనసునే కాకుండా ఇతర దేశాల్లో కూడా కీర్తి ప్రతిష్ఠలు సాధించిన ఘనత వాజపేయికి మాత్రమే దక్కిందన్నారు. ప్రజాసేవే పరమావధిగా దేశాభివృద్ధే దక్కుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారని ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉందంటే అది వాజపేయి ఘనతేనన్నారు.


నల్లగొండ పట్టణంలో వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్


కనగల్‌లో వాజపేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భిక్షం

● **నల్లగొండ** పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పాటు, పలు వార్డుల్లో వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యుడు నూకల నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర, జిల్లా నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, పిల్లి రామరాజు, పాలకూరి రవి, వెంకటేశం, గడ్డం వెంకట్‌రెడ్డి, హరి, కాశమ్మ, విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

● **కట్టంగూరు**లో వాజపేయి చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మండల వెంకన్న, నాయకులు గున్నాల నాగరాజు, కోమటి భాస్కర్, వెంకట్‌రెడ్డి, నాగరాజు, సతీష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● **చిట్యాల** పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూరెల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఈద్దుల మల్లేష్, కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, అశోక్, వెంకన్న పాల్గొన్నారు. చిట్యాలమండలంలోని గుండ్రాంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ, నాయకులు గరిషె నరేష్, సోమగోని నర్సింహ, మైల పరమేష్, రాచకొండ నరేష్, పాపని వాసుదేవ్, బుస్సు నర్సింహ, మల్లేష్, శంకర్, లింగస్వామి, నర్సింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● **మర్రిగూడ**లో బీజేపీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయం తి కార్యక్రమంలో శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్, నర్సింహ, వెంకట్, రాములు, శ్రీను పాల్గొన్నారు.

● **కనగల్** మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డులో వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పులకరం బిక్షం, నాయకులు దాసరి వెంకన్న, పతంగి సైదులుగౌడ్, ఏటెల్లి సైదులు, పాలకూరి సరిత, పాలకూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషి చేయాలి

చిట్యాలరూరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని సర్దార్ పాపన్నగౌడ్ గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పరిటాల రవికుమార్‌గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని వేంబావిలో బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాపన్నగౌడ్ ఔన్నత్యాన్ని గ్రామగ్రామాన చాటి చెప్పాలని, ఆయన ఆశయసాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సంఘం అభ్యున్నతికి పాటుపడాలని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం నూతన గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా కొంపల్లి శివకుమార్‌గౌడ్, అంతటి గణేష్‌గౌడ్‌లతో పాటు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం నియోజకవర్గ అ ధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు పంతంగి వెంకన్నగౌడ్, బొడ్డు శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గుణగంటి వెంకన్నగౌడ్, కోశాధికారి అంతటి గణేష్‌గౌడ్ పాల్గొన్నారు.



నూతన కమిటీని అభినందిస్తున్న రవికుమార్‌గౌడ్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

శాలిగౌరారం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన ఐతగోని ఇందిరకు మంజూరైన రూ.47,500 చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐతగోని సైదులుగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వలిశెట్టి సైదులు, పార్టీ సీనియర్ నాయకులు ఐతగోని వెంకన్నగౌడ్, కుక్కడపు దేవయ్య, బొబ్బిలి హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాంపల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నాంపల్లి మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన నేతాళ్ల వెంకటయ్య ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ కడారి శ్రీశైలంయాదవ్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల ఆంజనేయులు, నాయకులు మేకల దేవేందర్, జిల్లా శ్రీను, నేతాళ్ల నరేష్ పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రానికి చెందిన ఈద నర్సింహ ఇటీవల అకాల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ బుధవారం కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వెంట పందుల రాములు, రాజేందర్‌నాయక్, గ్యార గోపాల్, బోయపల్లి రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ రాజు సేవలు విస్తృతం చేయాలి

శాలిగౌరారం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ తాడోజు ఆచారి, మండల కన్వీనర్ గుండా దుర్గయ్య కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకాంత్‌రాజు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మంది పేద వారికి ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పర్వతం వెంకటాచారి, లక్ష్మణ్ చారి, కడారి మహేష్, శ్రీనివాసచారి, మదనాచారి, కోటేశ్వరయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రివర్గం నుంచి తొలగించాలి

చిట్యాల, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం నిర్వహించిన డీవైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగం మీద పదేపదే దాడి చేస్తోందని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజలకు క్షమాపణ డిమాండ్ ఆయన చేశారు. పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అంబేడ్కర్ ప్రచురణలను ముద్రించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అవిశెట్టి కిరణ్, జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట రమేష్, వడ్డగాని మహేష్, మహ్మద్ యాకూబ్, జిట్ట సురేష్, జోగు గణేష్, గోపి, పరమేష్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: పార్లమెంటులో అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కట్టంగూరి సరేందర్‌రెడ్డి డిమాండ్ చేవారు. బుధవారం తక్కెళ్లపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కోట్లాది మంది ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారని, శాశ్వత బానిసత్వం నుంచి విముక్తి కల్పించిన అంబేడ్కర్‌పై వ్యంగంగా మాట్లాడిన తీరును ఎవరూ క్షమించరని అన్నారు.

వైభవంగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెద్దవూర, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగతుర్తి గ్రామంలో కొత్తగా నిర్మించిన గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి విగ్రహ, నంది, జీవ ధ్వజ స్తంభాలకు ప్రతిష్ఠ నిర్వహించారు. పురోహితులు సిరసనగండ్ల శేఖర్‌బాబు ఆధ్వర్యంలో విగ్రహాలకు మూడు రోజులుగా పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం వేద పండితుల సమక్షంలో ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే కుం దూరు జైవీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన జానపాటి సతీష్‌కుమార్ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, గుంటుక సైదిరెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, యడవెల్లి దిలీప్‌రెడ్డి, ఇరుమాది నర్సిరెడ్డి, ఇరు మాది పాపిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్తయ్య పాల్గొన్నారు.

వైభవంగా ఆరాధన మహోత్సవాలు

నకిరేకల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ పట్టణంలోని కరుణానంద అచల గురుమందిరంలో కరుణానంద పాపయ్య పీఠాధిపతి అచల సద్గురు శ్రీ పూర్ణనంద మాతాజీ శిష్య బృందాలతో బుధవారం ఆరాధన మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో గురు మందిర నిర్వాహకులు మధుసూదన్, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, నిర్మల ప్రభావతి, పుష్ప, సోమనాథం, కోటి, గాంధీ పాల్గొన్నారు.


అచలగురు మందిరంలో ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్న మధుసూదన్

తిరుప్పావై ద్రావిడ ప్రబంధ పారాయణం

చిట్యాలరూరల్: మండలంలోని నేరడలో శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో 44వ మార్గళి ధనుర్మాసోత్సవాల్లో భాగం గా ఆదివారం 10వ రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. భక్తులు దేవాలయంలో తిరుప్పావై ద్రావిడ ప్రబంధ 10వ పా శురాన్ని పారాయణం చేశారు. మంగళ నీరాజనాలు సమర్పించారు. 44వ మార్గళి ధనుర్మాసోత్సవాల సందర్భంగా భక్తులు దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు.

నిజాయితీ చాటిన కండక్టర్

దేవరకొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా బంగారుపాలానికి చెందిన కారే బంగారి దేవరకొండ డిపోకు చెందిన బస్సులో నల్లగొండ రూట్‌లో వెళ్తుండగా సెల్‌ఫోన్‌ను బస్సులో మరిచిపో యింది. గమనించిన కండక్టర్ నాగమణి, డ్రైవర్ జగదీష్ సెల్‌ఫోన్‌ను దేవర కొండ డిపోలో అధికారులకు అప్పగించారు. దేవరకొండ అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులు విచారణ చేసి మొబైల్‌ఫోన్‌ను ప్రయాణికురాలికి బుధవారం అప్పగించారు. కండక్టర్ నాగమణి, డ్రైవర్ జగదీష్‌ను అసిస్టెంట్ మేనేజర్ సైదులు అభినందించారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.125	210	230
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 27.5 , కనిష్ఠం 20.0



వాహనసనం

- రోడ్డువెంట నిలిపి ఉంచిన వాహనాలతో మృత్యువాత
- ఫలితమివ్వని హైవే పెట్రోలింగ్
- ప్రధాన రహదారులపై నిత్యం ప్రమాదాలు
- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాద మృతులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా చుట్టూ జాతీయ, రాష్ట్ర రహదారులు విస్తరించి ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారితో పాటు హైదరాబాద్-వరంగల్, నార్కట్‌పల్లి-అద్దంకి రహదారులపై నిత్యం రాకపోకల రద్దీ ఉంటుంది. వీటికి తోడు కోదాడ-జడ్చర్ల, సాగర్-హైదరాబాద్ రహదారిపై రాకపోకలు కొనసాగుతుంటాయి. ఈ క్రమంలో హైవేల వెంట నిర్లక్ష్యంగా నిలుపుతున్న వాహనాలు ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. అతివేగం, అజాగ్రత్తకు తోడు డ్రైవర్ల నిర్లక్ష్య వాహన నిలిపివేత ప్రాణాల ప్రయాణికుల మీదకు తెస్తోంది. వీటిని నివారించాల్సిన పోలీసుల పెట్రోలింగ్ ఆశించిన మేర లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 6

ఇది సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని కోదాడ-జడ్చర్ల రాష్ట్ర రహదారి మార్గం. నిత్యం రద్దీగా ఉండే ఈ హైవేపై ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. వాహనదారుల నిర్లక్ష్యంతో చోటుచేసుకుంటున్న ప్రమాదాల్లో ప్రాణాలు పోతున్నాయి. రద్దీగా ఉండే రోడ్డు పక్కన డీసీఎం నిలిపివేయగా, రాంగ్ రూట్‌లో ఎదురుగా కారు వస్తోంది. రోడ్డు చివరగా వెళ్లాల్సిన ద్విచక్రవాహనదారుడు తప్పని పరిస్థితుల్లో రోడ్డు మధ్యలో వెళ్తున్నాడు. ఇలా ఎవరికి వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఏసు మార్గమే.. సన్మార్గం





జిల్లాకేంద్రంలో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు, కేక్ కట్ చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలాత్రిపాఠి

క్రిస్మస్ సంబురాలను జిల్లావ్యాప్తంగా బుధవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధల నడుమ జరుపుకున్నారు. ఉదయం నుంచే చర్చీలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. 8

శిశు సంరక్షణ కేంద్రానికి సకల సౌకర్యాలు

రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జిల్లాకేంద్రంలోని నవజాత శిశు కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలోని నవజాత శిశుసంరక్షణ కేంద్రానికి కావాల్సిన సకల సౌకర్యాలు కల్పిస్తానని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రూ.30 లక్షల వ్యయంతో శిశు సంరక్షణ కోసం అధునాతమైన వైద్య పరికరాలను అందించినట్లు తెలిపారు. ఇంకా అవసరమైన వసతుల గురించి తమ దృష్టికి తీసుకువస్తే 24 గంటల్లో ఏర్పాటు చేస్తామన్నారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య పరికరాల కొరత ఉందని కలెక్టర్ తన దృష్టికి తీసుకురాగానే ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నవజాత శిశువులకు వివిధ రకాల ఇన్‌స్పెక్షన్ల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, అందువల్లే ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని ఈ కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్, పిల్లల డాక్టర్ వందన, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్ పాల్గొన్నారు.

ఏసు బోధనలను ఆచరించాలి

నల్లగొండ కల్చరల్: మానవాళికి ఏసు క్రీస్తు అందించిన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించినప్పుడే వారి జీవితం సుఖమయంగా ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలోని దేవరకొండ రోడ్డులో మరియరాణి చర్చి, క్లాక్ టవర్ సెంటర్‌లోని బాప్టిస్టు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడారు. ఏసుక్రీస్తు ఇచ్చిన సందేశాలు కరుణ, దయ, జాలి, ప్రేమ వంటివి ఆచరించినప్పుడు సమాజం శాంతియుతంగా ఉంటుందన్నారు. క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకుంటున్నారని, క్రిస్మస్ పండుగకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రైస్తవులు సమాజ శాంతి కోసం పాటుపడుతున్నారన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రపంచానికి ఏసుక్రీస్తు గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ముఖ్య ప్రసంగికులు పందు ప్రవీణ్ కుమార్, సంఘ కాపరి బంక ప్రవీణ్ కుమార్,చర్చి అధ్యక్షుడు కిష్టఫర్, మాణిక్యం, అబార్ష లోం, విలియం, మత్స్యగిరి, లక్ష్మయ్య, రమేష్, జోసఫ్ పాల్గొన్నారు.

సర్వమతాల ఆదరణే కాంగ్రెస్ లక్ష్యం : ముత్తినేని



చర్చిని ప్రారంభిస్తున్న ముత్తినేని వీరయ్యవర్మ

తిరుమలగిరి(సాగర్): సర్వమతాలను సమానంగా ఆదరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యవర్మ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీరాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని, హ్యాపీ హోం అనాథ వృద్ధ శరణాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చిలో క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిస్తే ప్రపంచం లో శాంతి, ప్రేమ, కరుణ విలసిల్లుతాయన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వానికై ఏసుక్రీస్తు చేసిన బోధనలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో శాంతి నెలకొనాలంటే క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ మాల్యాద్రిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు మునినాయక్, కొర్ర శంకర్, స్థానికులు పాల్గొన్నారు.

యాదగిరికొండపై భక్తుల సందడి

స్వామివారిని దర్శించుకున్న 60వేల మంది భక్తులు



ప్రధాన క్యూలైన్లలో భక్తుల సందడి, (ఇన్‌సెట్‌లో) ఉత్సవమూర్తులు 7

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కీలకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాల నియామకంపై ఉత్కంఠ కొనసాగుతోంది. చైర్మన్ పదవుల కోసం కీలక నాయకుల నడుమ పోటాపోటీ నెలకొనడంతో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తేల్చుకోలేక సతమతమవుతున్నారు. కొన్ని కమిటీలపై ఆశావహుల నడుమ పోటీ ఉంటే, మరికొన్ని కమిటీల్లో నియామకాలపై కీలకనేతల మధ్య అభిప్రాయబేధాలుండడం జాప్యానికి కారణంగా తెలుస్తోంది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)



పెండింగ్ మార్కెట్ కమిటీలపై ఉత్కంఠ

- ఉమ్మడి జిల్లాలో ఏడు కమిటీలపై కుదరని ఏకాభిప్రాయం
- సూర్యాపేట, మిర్యాలగూడ పీఠాలు దక్కించుకునేదెవరనే ఆసక్తి
- కోదాడ, హుజూర్‌నగర్ కమిటీలపై కొనసాగుతున్న కసరత్తు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 21 మార్కెట్ కమిటీలకు ఇప్పటికే 14 కమిటీలకు పాలకవర్గాలు ఏర్పాటుకాగా, మిగిలిన సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, చౌటుప్పల్, చండూరు మార్కెట్ కమిటీల పాలకవర్గాలు ఏర్పాటు కాలేదు. ఈ కమిటీలకు ఎవరిని చైర్మన్లుగా నియమిస్తారనే అంశంపై కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. కీలకమైన ద్వితీయశ్రేణి నాయకులు ఈ చైర్మన్ పదవులు ఆశిస్తుండడంతో ఎవరిని ఎంపికచేస్తే ఎలా ఉంటుందనే అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేలు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

నిలిచిపోయిన సూర్యాపేట చైర్మన్ ఎంపిక

రాష్ట్రంలోనే కీలకమైన సూర్యాపేట మార్కెట్ కమిటీ పాలకవర్గ చైర్మన్ అభ్యర్థి ఎంపిక విషయంలో జాప్యానికి కాంగ్రెస్‌లోని ఆనియోజకవర్గ కీలకనేతలిద్దరి నడుమ ఏకాభిప్రాయం లేకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. మాజీమంత్రి, తన ముఖ్య అనుచరుడు కొప్పుల వేణారెడ్డికి చైర్మన్ పదవితో పాటు, వీరన్ననాయకకు వైస్‌చైర్మన్ పదవి, ఇతర డైరెక్టర్ పదవులకు పేర్లు సూచిస్తూ మార్కెటింగ్‌శాఖకు సిఫార్సు చేశారు. అయితే కార్పొరేషన్ చైర్మన్ వర్గం ఈ జాబితాను అంగీకరించలేదు. మాజీ మంత్రి అనుచరుడే అయిన మరో కీలకనేత పోతుభాస్కర్ చైర్మన్‌గా, గట్టు శ్రీనివాస్ వైస్ చైర్మన్‌గా కమిటీని మార్కెటింగ్‌శాఖ ఖరారు చేసినప్పటికీ భాస్కర్ చైర్మన్ బాధ్యతలు తీసుకోవడానికి సుముఖత చూపకపోవడంతో ఆ కమిటీ కూడా పెండింగ్‌లో పడిపోయింది. మాజీమంత్రి ముఖ్య అనుచరుడు తప్ప ఆయన ఇతర ఏ పేరు సూచించినా చైర్మన్ పదవికి అంగీకరిస్తామని కార్పొరేషన్ చైర్మన్ వర్గం అధిష్ఠానానికి తెలియజేయడం, అందుకు మాజీమంత్రి ససేమిరా అంటుండడం వల్లే ఈ కమిటీ నియామకం నిలిచిపోయిందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చసాగుతోంది. ఇటీవల పార్టీ సమావేశాల్లో మాజీమంత్రి ముఖ్య..

- మిగతా 7వ పేజీలో...

మిర్యాలగూడ మార్కెట్ దక్కేదెవరికో..?

మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే అంశం ఆసక్తికరంగా మారింది. గతపదేళ్లుగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్ముకొని పనిచేసిన వర్గాలకివ్వాలనే వాదనకు తోడుగా,పార్టీకోసం గతఎన్నికల్లో బలంగా పోరాడిన నాయకులకు ప్రాధాన్యమివ్వాలనే సూచనలు పార్టీలో అన్నిస్థాయిల్లో వ్యక్తమవుతున్నాయని కీలకనేతలు చె బుతున్నారు. ఇక్కడ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళలకు రిజర్వ్ కావడంతో బీసీవర్గాలకివ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. అన్ని సమీకరణాలు సరిపోలేలా చైర్‌పర్సన్‌ని ఎంపిక చేసేందుకు కసరత్తు సాగుతున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రధానంగా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ సతీమణి కృష్ణవేణి, మిర్యాలగూడ మండలం కిష్టాపురానికి చెందిన సారెడ్డి అనూష శంకర్‌రెడ్డి, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి సతీమణి గాయం రజిత పేర్లని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపిక వ్యవహారంలో గత రెండు దశాబ్దాలుగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుండడం, ఈసారి కూడా అదే ఒరవడి కొనసాగుతోందని కాంగ్రెస్‌లో చర్చ సాగుతోంది.

మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, చౌటుప్పల్ మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులకోసం తీవ్ర పోటీ నెలకొంది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశీస్సులు పొందడం ద్వారా చైర్మన్ పదవులు దక్కించుకునేందుకు ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. పనే ప్రామాణికంగా ఎంపిక చేస్తామని ఆశావహులకు ఎమ్మెల్యే స్పష్టం చేస్తుండడంతో ఉత్కంఠ కొనసాగుతోంది. చండూరు మార్కెట్ చైర్మన్ పదవి బీసీలకు రిజర్వ్ కావడంతో ఈపదవికోసం గట్టుప్పల్ మాజీ సర్పంచ్ జనార్దన్, చండూరు ముఖ్యనేత కోడి గిరిబాబు, మాజీ సర్పంచులు బూడిద లింగయ్యాయాదవ్(ఇప్పర్తి), చెరుపల్లి వెంకటేశం(పలివెల) బలంగా పోటీపడుతున్నారు. వీరిలో చైర్మన్ పదవికి ఎమ్మెల్యే ఎవరిని ఎంపికచేస్తారనే దానిపై అందరిలో ఆసక్తి కనబడుతోంది. మరోవైపు ఎస్సీ వర్గానికి రిజర్వ్ అయిన చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ పదవికోసం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉబ్బ వెంకటయ్య, చిన్న కొండూరు మాజీ సర్పంచ్ బక్క శ్రీనివాస్, సీనియర్‌నేత బోయ రాంచందర్ పోటీపడుతున్నారు.

రాజగోపాల్‌రెడ్డి ఆశీస్సులకోసం నిరీక్షణ

గిరిజన భూములు సస్యశ్యామలం

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



కాల్వలకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పూల్యా తండా సమీపంలోని వరదకాల్వ ఎత్తిపోతల నుంచి ఎస్ఎల్‌బీసీ డీ-8, 9 కాల్వలకు ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నీటి ద్వారా పెద్దవూర, తిరుమలగిరి(సాగర్) మండలాల్లోని చలకుర్తి, కుంకుడుచెట్టు, బోనూతల, తూటిపేటతండా, గాత్‌తండా, రంగుండ్లతండా, ఎల్లాపురం గ్రామాలు, గిరిజనతండాల్లో చివరి భూములకు సాగునీరు అందుతాయన్నారు.

ఆయా గ్రామాల రైతులు సమన్వయం చేసుకొని నీటిపారుదల చేసుకోవాలని సూచించారు. 2013-14లో మాజీ మంత్రి జానారెడ్డి మంజూరు చేయించినప్పటికీ పదేళ్లుగా కాలయాపన చేస్తూ నిరాదరణకు గురైందన్నారు. వరదకాల్వకు మూడు పంపుల ద్వారా నీటిని తరలిస్తుండగా అందులోని ఒక పంప్‌కు డివైడర్ ద్వారా లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి ఈ కాల్వలకు నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖరెడ్డి, తిరుమ లగిరి(సాగర్) మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, సీఈ వి.అజయ్‌కుమార్, ఏఈ సత్యనారాయణ, డీఈ వేణు పాల్గొన్నారు.

సాగర్ నియోజకవర్గానికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లు

నిడమనూరు: నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించినట్లు ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తెలిపా రు. మండలంలోని తుమ్మడం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న ప్రా థమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. మొదటి విడతగా అన్ని నియోజకవర్గాలకు 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుండగా, తన విజ్ఞప్తి మేరకు సాగర్ నియోజకవర్గానికి 5వేల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తా మన్నారు. పరిసర గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పూర్తిగా నివారించేందుకు తుమ్మడంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయిస్తానన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, మండల వైద్యాధికారి అరవింద్, మాజీ ఎంపీపీ యడవెల్లి రంగశాయిరెడ్డి, వల్లభ్‌రెడ్డి, రామేశ్వరిమట్టారెడ్డి, ముంగి శివమారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చినవీరయ్య, వంశీ, నర్సింగు విజయ్‌కుమార్, గడ్డం గోవిందరెడ్డి, మంగ్లా, గంగుల శ్రీనివాస్, బుర్రి వెంకన్న, మల్లారెడ్డి, విశ్వనాధుల రమేష్, శివ పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ మహానేత వాజపేయి



వాజపేయి జయంతి దేవరకొండలో సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

దేవరకొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): దేశం గర్వించదగ్గ మహానేత మాజీ ప్రధాని వాజపేయి అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొం డ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని ది వంగత అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం బీజేపీ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించి మాట్లాడారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యమిచ్చి ప్రధానమంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన మహానేత వాజపేయి అని కొనియాడారు. భారత ప్రధానిగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. భారతీయ జనతాపార్టీ ఈ స్థాయిలో ఉండడానికి వాజపేయి కారణమన్నారు. ప్రధానిగా దేశ సమగ్ర అభివృద్ధికి ముందు చూపుతో కృషి చేశారని, ఆ యన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూటుపల్లి రవికుమార్, కర్నాటి సురేష్, చనమోని రాములు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, వనం శ్రీనివాస్, అప్పల అజయ్, గాజుల రాజేష్, అంకూరి నర్సింహా, జల్దా భాస్కర్, భిక్షపతి, బెలిద మాధవి, రెడ్డిశంకర్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ
నాగార్జునసాగర్-దేవరకొండ

నిజాయితీ చాటిన కండక్టర్



సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న అసిస్టెంట్ మేనేజర్ సైదులు

దేవరకొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా బంగారుపాలానికి చెందిన కారే బంగారి దేవరకొండ డిపోకు చెందిన బస్సులో నల్లగొండ రూట్‌లో వెళ్తుండగా సెల్‌ఫోన్‌ను బస్సులో మరిచిపో యింది. గమనించిన కండక్టర్ నాగమణి, డ్రైవర్ జగదీష్ సెల్‌ఫోన్‌ను దేవర కొండ డిపోలో అధికారులకు అప్పగించారు. దేవరకొండ అసిస్టెంట్ డిపో మేనే జర్ పడాల సైదులు విచారణ చేసి మొబైల్‌ఫోన్‌ను ప్రయాణికురాలికి బుధవారం అప్పగించారు. కండక్టర్ నాగమణి, డ్రైవర్ జగదీష్‌ను అసిస్టెంట్ మేనేజర్ సైదులు అభినందించారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు జారీ



దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందిస్తున్న ఆర్టీసీ ప్రతినిధులు

పెద్దఅడిశర్లపల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మన ఊరు-గుడిపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహకారంతో గుడిపల్లి మండలకేంద్రంలో బుధవారం దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్ లను పంపిణీ చేశారు. సుమారు 12 మందికి దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు పరిశీలించి బస్‌పాస్‌లు అందజేసినట్లు అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగులు పాస్‌ల కోసం దేవరకొండ డిపోకు వెళ్లడం ఇబ్బందిగా పడుతుండడంతో సంస్థ ప్రతి నిధులు వారి సౌకర్యార్థం ఆయా గ్రామాల్లోని దివ్యాంగులకు మండ లకేంద్రా ల్లో పాస్‌లు జారీ చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. వర్షం కార ణంగా తక్కువ మంది దివ్యాంగులు హాజరైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్, రమేష్, బద్రి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ధ్వజ స్తంభం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

పెద్దవూర, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగతుర్తి గ్రామంలో కొత్తగా నిర్మించిన గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి విగ్రహ, నంది, జీవ ధ్వజ స్తంభాలకు ప్రతిష్ఠ నిర్వహించారు. పురోహితులు సిరసనగండ్ల శేఖర్‌బాబు ఆధ్వర్యంలో విగ్రహాలకు మూడు రోజులుగా పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం వేద పండితుల సమక్షంలో ప్రతిష్ఠించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన జానపాటి సతీష్‌కుమార్ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్ రెడ్డి, గుంటుక సైదిరెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, యడవెల్లి దిలీప్‌రెడ్డి, ఇరుమాది నర్సిరెడ్డి, ఇరు మాది పాపిరెడ్డి, వెంకట్‌రెడ్డి, జూపల్లి ముత్తయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంఈవో డాకల్‌రెడ్డి మృతి



● నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అనుముల మం డల మాజీ మండల విద్యాధికారి నిమ్మల డాకల్‌రెడ్డి(75) మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం ఆయన స్వగ్రామం యాచారంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, రిటైర్డ్ ఉద్యో గుల సంఘ నాయకులు వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ వృత్తిలో వారు అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో విశ్రాం త ఉద్యో గుల సంఘ అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య, అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, పెద్దవూర ఎంఈవో తరి రాము, పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు చెన్ను వెంకట్‌రెడ్డి, కొల్లి శ్రీనివాసరెడ్డి, పెనుగొండ సుబ్బారావు, మందా సైదులురావు, గౌతమ్, రిటైర్డ్ ఉద్యోగులు వాసుదేవుల పుల్లారెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లు, వడ్డెపల్లి నర్సిరెడ్డి, అనిమిరెడ్డి, రామలింగయ ఉన్నారు.

మాజీ ప్రధాని వాజపేయికి ఘనంగా నివాళి



చింతపల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న రమేష్ యాదవ్, తదితరులు

చింతపల్లి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని వాజపేయి జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలో బీజేపీ నాయకులు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం వద్ద పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ, బొడ్డు మహేష్‌గౌడ్, గొడుగు శ్రీనివాస్, కుందేళ్ల చెన్నయ్య, బూత్ అధ్యక్షుడు గజ్జె అభినవ్, పాలకూర్ల రాజు, గుండ్లపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

● **కొండమల్లేపల్లి(ఆంధ్రజ్యోతి):** మండలంలోని జోగ్యతండా సమీపంలో ఉన్న బధిరుల ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేశారు. అనంతరం ఎస్‌వీఆర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గిన్నెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్, నల్లగొండ పార్లమెంట్ మాజీ కన్వీనర్ నక్క వెంకటేశ్‌యాదవ్, చెనగోని శివగౌడ్, జంగిటి మల్లేష్ యాదవ్, సుధాకర్, భరత్, అంజియాదవ్, చందు నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి: జోగ్యతండాలో ప్లేట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

ఆస్తులున్నా.. అభివృద్ధి సున్నా



చింతపల్లి మండలం మదనాపురం ఆలయ భూముల్లో పెరిగిన గడ్డి

» దేవరకొండ నియోజకవర్గంలో పురాతన ఆలయాలకు ధూప, దీప నైవేద్యం కరువు
» ఐదేళ్లుగా భూములకు కౌలు వేలం వేయని అధికారులు

దేవరకొండ నియోజకవర్గంలోని పలు పురాతన ఆలయాలకు పుష్కలంగా భూములు ఉన్నప్పటికీ నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో ఆలయా నిర్వహణ కష్టంగా మారింది. ఏళ్ల తరబడి ఆలయాల భూములను కౌలు వేలం నిర్వహించకపోవడంతో చాలా భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా కౌలుకు తీసుకున్న వారితో కొందరు మాత్రమే కౌలు చెల్లిస్తున్నారు. దీంతో నిత్యం దేవుళ్లకు ధూప, దీప నైవేద్యం లేకుండా పోతుంది. - ఆంధ్రజ్యోతి, చింతపల్లి)

దేవరకొండ నియోజకవర్గంలో దాదాపు 902 ఎకరాలకు పైగా దేవుడి మాన్యం భూములు. వీటిలో ఇప్పటి వరకు సుమారుగా 277 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి. చింతపల్లి మండలంలో మదనాపురం లక్ష్మీనర్సింహ ఆలయపరిధిలో మదనాపురం, చాకలిశేరుపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఆలయం పేరు మీద 257.31 ఎకరాలు భూమిఉంది. కాకతీయుల కాలంలో నిర్మించిన గొడు కొండ్లలోని వేణుగోపాలస్వామి ఆలయ పరిధిలో 120, చింతపల్లిలోని వేంకటేశ్వర ఆలయ పరిధిలో 105 ఎకరాల భూములున్నాయి. దేవరకొండ మండలం ముదిగొండలో వీరబ్రహ్మేంద్ర ఆలయ పరిధిలో 8.04 పట్టణంలోని మల్లికార్జునస్వామి ఆలయ పరిధిలో 1.36, సీతా రామచంద్ర స్వామి ఆలయానికి 2.00 ఎకరాలు, నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం సిర్సనగండ్ల గ్రామం లో సీతారామచంద్ర ఆలయానికి సంబంధించిన ఆలయ భూములు డిండి మండలం చెర్కుపల్లిలో 10 ఎకరాలు పెద్దఅడిశర్లపల్లి మండలం కోదండపురంలో వేంకటేశ్వర స్వామి ఆలయం కింద 102 ఎకరాల భూములున్నాయి. వీటికి కొన్నేళ్ల వరకు దేవాదాయ ,ధర్మదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈ భూములను బహిరంగ వేలం వేసేవారు. ప్రస్తుతం అధికారుల దాదాపుగా నిర్లక్ష్యం కారణంగా వేలం వేయకపోవడం వల్ల ఆలయాల నిర్వ హణ సక్రమంగా లేకపోవడంతో ధూప దీప నైవేద్యానికి నోచుకోవడం లేదు.

ఆలయ భూముల పరిరక్షణకుకృషి

ఆలయ భూముల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తా. గ్రామాల్లోని రైతుల నుంచి కౌలు సక్రమంగా వసూళ్లు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. కొత్తగా ఏర్పాటు చేసిన పాలకవర్గాల సభ్యులకు ఈ బాధ్యత ఇవ్వడం జరిగింది. వచ్చే ఏడాది మార్చిలో ఆలయాల భూములు వేలం కోసంప్రణాళిక రుపొందించాం.

- వెంకటలక్ష్మి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్

బహిరంగ వేలం జాడ ఏదీ

నియోజకవర్గంలోని గ్రామాల్లో ఆలయ భూములను కొందరు రైతులు 1958 సంవత్సరంలో కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం సంవత్సరానికి గ్రామాల్లో రైతులతో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి భూములను కౌలు బహిరంగ వేలం వేయాల్సి ఉంది. ఆలయ పరిరక్షణకు సంబంధించి పాలక మండలిని ఏర్పాటు చేస్తున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. పాలక వర్గ సభ్యులు గ్రామా లకు చెందిన వారు కావడంతో రైతుల నుంచి కౌలు వసూళ్లు పూర్తి స్థాయిలో చేయడం లేదు. దీంతో పాటు రైతులు పాలక వర్గ సభ్యులకు సహకరించడం లేదన్న కారణంతో అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి సంవత్సరం భూములను వేలం నిర్వహించక పోవడంతో గతంలో వేలం పాడిన రైతులే భూములను సాగు చేసుకుంటున్నారు. దీని వలన ఆల యాలు అభివృద్ధికి డబ్బులు పూర్తి స్థాయిలో రాకపోవడంతో అభివృద్ధి జరగడం లేదు.

ఏసు క్రీస్తు బోధనలు ఆచరణీయం

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ● ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మిర్యాలగూడ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఏసు క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. యేసు జన్మదినం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్‌ను కట్ చేసిక్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజలు క్రిస్మస్ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగం, షోయబ్‌అలీ, స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **దేవరకొండ(ఆంధ్రజ్యోతి):** దేవరకొండ పట్టణంలోని ఎంబీ చర్చి, తూర్పుపాలెం, బంజారాకాలనీ షలోమి చర్చి ల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ షలోమా చర్చిలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వేర్వేరు ప్రకటనల్లో క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫాస్టర్ రమేష్, అబ్దుల్ కలీం, గోవర్ధన్, పాస్టర్లు పాల్గొన్నారు.

● **చింతపల్లి,(ఆంధ్రజ్యోతి):** మండలంలోని వెంకటేశ్వర నగర్(మాల్)లోని షాలీం చర్చిలో పాస్టరమ్మ బి.మరి యమ్మ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంత రం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఇస్తే రాణి, వంశీ, కార్తిక్, రమేష్, సన్నీ పాల్గొన్నారు.

● **పెద్దఅడిశర్లపల్లి (ఆంధ్రజ్యోతి):** పెద్దఅడిశర్లపల్లి, గుడిపల్లి మండలాల్లో క్రైస్తవులు అర్ధరాత్రి నుంచే చర్చిలకు వచ్చి ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు బోధనలను క్రైస్తవ మతపెద్దలు పాస్టర్ మత్తయ్య, ఖాలేబు వివరించారు. అంగడిపేట, అక్కంపల్లి, అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద గల ఎం.బీ చర్చి ల్లో ప్రదర్శన ఆకట్టుకున్నాయి.అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు.

● **వేములపల్లి, (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్టు చర్చితోపాటు శెట్టిపాలెం, మొల్కపట్నం, సల్కునూరు, రావులపెంట, ఆమనగల్లు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీబీసీ చర్చి సంఘం అధ్యక్షుడు సామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ ఏసు బోధనలు ఆచరణీ యవ న్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీబీసీ కార్యదర్శి సాల్మన్‌రాజు, పుట్టల నతాని యేల్, దైదా వెంకటరత్నం, పుట్టల ఇమ్మానియేల్, పుట్టల జాన్, ఇజ్రాయిల్, పర మనాస్, తీగల జాన్, శాంతికుమార్ పాల్గొన్నారు.

● **గుర్రంపోడు, (ఆంధ్రజ్యోతి) :** గుర్రంపోడు, కాచారం, కోయగూరవానిబావి, చేపూరు, జిన్నాయచింత చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని ఇమ్మా నియేల్ చర్చిలో ఎస్ఐ మధు వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు కొల్లి విఠల్, మనోహర్, జాన్‌లు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సైదిరెడ్డి, మేడివెంకన్న పాల్గొన్నారు.

● **కొండమల్లేపల్లి (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలోని హరేబ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఫాస్టర్ సునీల్ కుమార్ ప్రార్థనలు నిర్వహించి యేసు బోధనలు బోధించారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపు కు న్నారు. కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానియేల్, సంఘం పెద్దలు యేసురత్నం, మురళీకృష్ణ, రాజు, హసన్నా, రాజు, శ్యాంసన్, స్టీఫెన్, ప్రవీణ్, పాల్గొన్నారు.

● **హాలియా, (ఆంధ్రజ్యోతి):** మునిసిపాటీలో 6వ వార్డు లో శాంతికర్త ప్రార్థన మందిరంలో కౌన్సిలర్ గౌని సుధారాణి రాజారమేష్‌యాదవ్ క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. అల్వాల క్రాస్ రోడ్డులో గల కల్వరి క్రీస్ట్ మినిస్టరీ చర్చిలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాదర్ మిల్కీరాజ్, నాయకులు యడవెల్లి దిలీప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమేష్, ఫాస్టర్ ఫిలిఫ్, బాలునాయక్, పాల్గొన్నారు.



చింతపల్లి : వెంకటేశ్వరనగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో ఫాస్టర్ మరియమ్మ



దేవరకొండలో వేడుకల్లో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ

ఫటాఫట్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం

పెద్ద అడిశర్లపల్లి మండలవిద్యాధికారి వెంకటయ్య



విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అం దిస్తున్నామని పీఏపల్లి ఎంఈవో వెంకటయ్య తెలిపారు. బుధవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు.

-పెద్దఅడిశర్లపల్లి-(ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి : మధ్యాహ్న భోజన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయా?

ఎంఈవో: బిల్లులు పెండింగ్‌లో లేకుండా మా సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు బిల్లులు చెల్లిస్తున్నారు. మా సిబ్బంది సమ్మెలో ఉండడంతో అక్టోబర్, నవంబర్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : ఫుడ్ పాయిజన్ కాకుండా ఏం చర్యలు చేపట్టారు ?

ఎంఈవో: ఇటీవల మండలంలో జరిగిన సంఘటనలు మళ్లీ జరుగకుండా నిత్యం ఉపాధ్యాయులతో పాటు వంట ఏజెన్సీల వారికి సలహాలు ఇస్తున్నాం. బియ్యం, కూరగాయలు నాణ్యమైనవి తీసుకొచ్చేలా చర్యలు చేపడుతున్నాం

ఆంధ్రజ్యోతి : ఏకోపాధ్యాయ పాఠశాలల పరిస్థితి ఎలా ఉంది?

ఎంఈవో: మండలంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 10 ఉండగా, ఆ పాఠశాలకు ఉపాధ్యాయుడు సెలవుపెడితే సీఆర్పీలు లేదా పక్క పాఠశాలల నుంచి ఉపాధ్యాయుడిని పంపిస్తున్నాం

ఆంధ్రజ్యోతి : రెండు జతల డ్రస్సులు, పుస్తకాలు అందరికీ అందాయా?

ఎంఈవో : అన్ని పాఠశాలలకు స్కూల్ డ్రస్సులతో పాటు పుస్తకాలు, నోట్ బుక్స్‌తో పాటు పార్ట్-2 పుస్తకాలు కూడా ఇచ్చాం.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

కొండమల్లేపల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధ వారం జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశం లో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా ఎదు ళ్ల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శిగా ఆదిరాల రమేష్‌మాదిగను ఎన్నుకున్నారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలంమాదిగ హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై నిర్వహించనున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆడెపు నాగార్జున మాదిగ, తరి ఏడుకొండలు మాదిగ, మారుపాక గోపాల్, శ్రీను, శ్రీరాములు, జాను, బక్కలయ్య, అనిల్, సాలయ్య పాల్గొన్నారు.

గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేయాలి

దేవరకొండ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు తొలి ప్రాధాన్యంగా గిరిజనులకు పంపిణీ చేయాలని సేవాలాల్ బం జారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందు నాయక్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 20 ఏళ్లుగా ప్రభుత్వాలు గిరిజనులకు ఇళ్లు మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను గిరిజన తండాలు, గుడాలలోని పేద గిరిజనులకు తొలి ప్రాధా న్యత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయా లని ప్రకటనలో కోరారు.

నిండుకుండలా తుమ్మడంచిన్నచెరువు



నిడమనూరు మండలంలో అలుగు పోస్తున్న తుమ్మడం చిన్నచెరువు

నిడమనూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా చెరువులు వర్షాకాలంలో నిండితే అలుగులు పోస్తుంటాయి. కానీ మండలం తుమ్మడం గ్రామంలోని చిన్నచెరువు నేటికీ అలుగు పోస్తూ కనువిందు చేస్తోంది. మండలంలోని గొలుసుకట్టు చెరువుల్లో ఒకటైన తుమ్మడం చిన్నచెరువు నిండుకుండలా ఉండి నిత్యం అలుగు పోస్తున్నది. దీంతో అటునుంచి వెళ్లేవారు కొంతసేపు అక్కడ ఆగి చెరువు అలుగు పోస్తున్న దృశ్యాన్ని వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. పరవళ్లు తొక్కుతూ పాలపొంగులా కనిపిస్తున్న నీటి సుందర దృశ్యం మరోవైపు చూపరులను తప్పకుండా వీక్షిం చేలా చేస్తున్నాయి.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లతో పోలీసులు

కొండమల్లేపల్లి, డిసెంబరు 25 : దేవరకొండ మండలం తాటికోల్ వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను కొండమల్లేపల్లి సమీపంలో పట్టుకున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్రీడలు యువతకు అవసరం: శంకర్‌నాయక్

నల్లగొండ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): యువతకు ప్రస్తుత తరుణంలో క్రీడలు ఎంతో అవసరమని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. ఎన్‌జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కేవీఆర్ కప్ క్రికెట్ పోటీలను బుధవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. యువత ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. క్రీడా పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహ సడకుండా తిరిగి ప్రయ త్నం చేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వీరబ్రహ్మానందారెడ్డి, సాయి, జహంగీర్ బాబా, అశోక్, విలాల్ పాల్గొన్నారు.

సీపీఐ సభను జయప్రదం చేయాలి

మర్రిగూడ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నల్లగొండలో సీపీఐ శత వసంతాల ఆవిర్భావం సందర్భంగా డిసెంబరు 30వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పలు దుకాణాల్లో నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షంరెడ్డి మాట్లాడుతూ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బూడిద సురేష్, నాయకులు బుర్ర శేఖర్, ఆకుల రఘుమయ్య, పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

చిట్యాల, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం నిర్వహించిన డీవైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగం మీద పదేపదే దాడి చేస్తోందని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజలకు క్షమాపణ డిమాండ్ ఆయన చేశారు. పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అంబేడ్కర్ ప్రచురణలను ముద్రించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అవిశెట్టి కిరణ్, జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట రమేష్, వడ్డగాని మహేష్, మహ్మద్ యాకూబ్, జిట్ట సురేష్, జోగు గణేష్, బూరుగు గోపి, పరమేష్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: పార్లమెంటులో అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కట్టంగూరి సరేందర్‌రెడ్డి డిమాండ్ చేవారు. బుధవారం తక్కళ్లపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కోట్లాది మంది ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారని, శాశ్వత బానిసత్వం నుంచి విముక్తి కల్పించిన అంబేడ్కర్‌పై వ్యంగంగా మాట్లాడిన తీరును ఎవరూ క్షమించరని అన్నారు.